ప్రజాశక్తి

బుధవారం 16 అక్టోబర్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

నేటి నుండి మద్యం విక్రయాలు

● కృష్ణాజిల్లాలో 123 దుకాణాలకు రూ.11.52 కోట్లు చెల్లింపు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

లాటరీలో ప్రయివేటు మద్యం దుకాణాలను దక్కించుకున్న వారంతా బుధవారం నుండి అమ్మకాలను ప్రారంభిం చనున్నారు. ప్రభుత్వం ఆయా దుకాణాలకు నిర్ధేశించిన రుసుము చెల్లించారు. జిల్లాలో ఏడాదికి రూ. 55 లక్షలు ఫీజు చెల్లించాల్సిన దుకాణాలు 155, రూ.65 లక్షలు ఫీజు చెల్లించాల్సినవి 108 ఉన్నాయి. నిర్ధేశించిన మొత్తంలో మొదటి విడత ఆరో వంతును లాటరీలో దుకాణాలు దక్కించుకున్నవారు ప్రభుత్వానికి చెల్లించారు. జిల్లాలోని 123 దుకాణాలకు 11 కోట్లా 52 లక్షల 50 వేల రూపాయల మేర ఫీజుల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. షాపుల నిర్వాహకులు ప్రతి రెండు నెలలకు ఇదేవిధంగా నిర్ధేశించిన మొత్తాన్ని ఫీజుగా చెల్లించాలి. మరోపక్క లాటరీలో దుకాణాలు దక్కించుకున్న వారు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు సమర్పించి బుధవారం నుంచి దుకాణాలను తెరవడానికి సన్నాహాలు చేసుకుంటున్నారు.

వ్యాపారానికి సన్నాహాలు

లాటరీలో దుకాణాలు దక్కించుకున్న వారు నిర్ధేశించిన ప్రాంతాల్లో మద్యం వ్యాపారం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రభుత్వానికి చెల్లించిన మొత్తాన్ని దుకాణ అద్దెలు, నిర్వహణ వ్యయాన్ని ఈవ్యాపారంలో తిరిగి రాబట్టుకోవడానికి పెద్ద మొత్తంలో మద్యం విక్రయించాలి. భారీగా వ్యాపారాన్ని నిర్వహించడానికి అనుగుణంగా కొన్ని ప్రాంతాల్లో జనావాసాల్లోనూ దుకాణాల ఏర్పాటు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఈనేపథ్యంలోనే మద్యం వ్యాపారులు నిబంధనలకు అనుగుణంగా దుకాణాలు ఏర్పాటు చేసుకునేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాల్సి వుంది. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలలు, ప్రార్థనా మందిరాలకు 100 మీటర్లు దూరంగా మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేయాలి. ఈ నిబంధనకు అనుగుణంగా వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారా లేదా అన్నది అధికార యంత్రాంగం పరిశీలించి అనుమతులు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

బాలికల పాఠశాలలో టిడిపి నేతల హల్‌చల్

● భయభ్రాంతులకు గురైన విద్యార్థినులు

● భోజనం కార్మికులను తొలగించాలని హంగామా ● హెచ్‌ఎంపై వొత్తిడి

ప్రజాశక్తి - మైలవరం : మండల కేంద్రమైన మైలవరంలోని ఎంబిఎం జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలలోకి మంగళవారం టిడిపి నాయకులు ప్రవేశించి విద్యార్థులను, పాఠశాల సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేశారు. మైలవరం పాఠశాల ప్లస్‌లో మధ్యాహ్న భోజన కార్మికురాలుగా పనిచేస్తున్న వారిని మార్చాలంటూ హెచ్‌ఎంపై వత్తిడి చేయడమే కాకుండా సంబంధిత కార్మికురాలిని భయపెట్టారు. దీంతో పాఠశాలలోని విద్యార్థినులు భయభ్రాంతులకు గురయ్యారు. వివరాలను పరిశీలిస్తే... బాలికల పాఠశాలలో గత 20 ఏళ్లుగా మధ్యాహ్న భోజన కార్మికురాలుగా ఎస్.వెంకటరత్నం పనిచేస్తున్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్మికురాలు వెంకటరత్నంను మార్చాల్సిందేనంటూ పాఠశాల హెచ్‌ఎం పి.లక్ష్మిని తరచూ డిమాండ్ చేస్తూ వత్తిడి చేస్తున్నారు. వెంకటరత్నంపై ఎలాంటి ఫిర్యాదులు లేవని, ఆమెను తొలగించే అధికారం తనకు లేదని ప్రధానోపాధ్యాయురాలు స్పష్టం చేస్తున్నా టిడిపి నాయకులు వినిపించుకోవడంలేదు. హెచ్‌ఎం ఎంత చెప్పినా వినకుండా దసరా సెలవులు అనంతరం ప్రారంభం రోజైన సోమవారంనాటు టిడిపి నాయకులు మళ్లీ పాఠశాలకు వచ్చి వెంకటరత్నాన్ని మార్చాల్సిందేనంటూ డిమాండ్ చేస్తూ హడావుడి చేశారు. పాఠశాలలో నానా హంగామా సృష్టించారు, దీంతో హెచ్‌ఎం...ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దష్టికి విషయాన్ని తీసుకెళ్తానని టిడిపి నేతలకు వివరించారు. అయినా మంగళవారం టిడిపికి చెందిన 30 మంది వరకు పాఠశాలలోకి వెళ్లి మహిళా హెచ్‌ఎంతో, వంట నిర్వాహకురాలు వెంకటరత్నంతో వాగ్వాదానికి దిగారు. పాఠశాలలో హల్‌చల్ చేశారు. బైక్‌లతో హంగామా సృష్టించి విద్యార్థునులను భయభ్రాంతులకు గురిచేశారు. హెచ్‌ఎంను దుర్భాషలాడారు. అంతేగాక భోజనం బాగోలేదని కొంతమంది బాలికల తల్లులతో ఫిర్యాదు చేయించారు. "ఎప్పటినుంచో వంట చేస్తున్నావు, తప్పుకుంటే ఏమవుతుంది, మరొకరు నీ స్థానంలో వంట చేస్తారుగా, నీకెందుకు?" అంటూ కార్మికురాలిని బెదిరించారు. "నువ్వు మా పార్టీ కాదు, నువ్వు తప్పుకోవాల్సిందే, లేదంటే ఊరుకునేది లేదు, తప్పుకోకుండా ఉండాలంటే లక్ష రూపాయలు (మిగతా 2లో)

మైలవరంలోని బాలికల పాఠశాలలోకి బైక్‌లపై వచ్చిన టిడిపి నాయకులు

టిడిపి నాయకులు బెదిరిస్తున్నారు

సంధి పాము వెంకట రత్నం, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు, మైలవరం ప్రభుత్వ బాలికల పాఠశాల

గత మూడు నెలలుగా టిడిపి నాయకులు తప్పుకోవాలని బెదిరిస్తున్నారు. సకాలంలో బిల్లులు రాకపోయినా అప్పులు చేసి 21 సంవత్సరాలుగా పిల్లలకు భోజనాన్ని అందిస్తున్నాను. ఇప్పుడు తప్పుకోవాలంటే ఎలా ? మాది మగ దిక్కులేని సంసారం. మరో వత్తి చేసుకోలేని పరిస్థితి. బలవంతంగా తప్పించాల్సి వస్తే నన్ను వేధించిన టిడిపి నాయకులపై కేసు పెట్టి చావటానికైనా సిద్ధం.

తొలగిస్తే ఉద్యమిస్తాం

సిహెచ్ సుధాకర్, సిఐటియు మండల అధ్యక్షులు, మైలవరం

గత మూడు నెలలుగా మైలవరంలోని పలువురి కార్మికులను టిడిపి నాయకులు తప్పుకోవాలంటూ బెదిరింపులకు దిగుతున్నారు. కార్మికులను తొలగిస్తే ఉద్యమం చేపడతాం. ఉన్నతాధికారుల దష్టికి తీసుకువెళ్తాం. మహిళా కార్మికులను అధికార పార్టీ నాయకులు బెదిరించడం తగదు. భోజన కార్మికులకు సిఐటియు అండగా ఉంటుంది.

డ్రోన్ షో ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 22న కష్ణానది తీరంలో నిర్వహించే భారీస్థాయి డ్రోన్‌షోకు చేయాల్సిన ఏర్పాట్లను రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన మంగళవారం పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్‌ను డ్రోన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దే క్రమంలో ఈ నెల 22, 23 తేదీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమరావతి డ్రోన్ సమ్మిట్-2024ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఈ నెల 22వ తేదీ సాయంత్రం కష్ణమ్మ ఒడ్డున డ్రోన్‌షోతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. వీటికి చేయాల్సిన ఏర్పాట్లపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్ సజన మంగళవారం పున్నమి ఘాట్ బబ్బూరి గ్రౌండ్స్‌ను సందర్శించారు. కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రితో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తదితరులు హాజరుకానున్న నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. డ్రోన్ షో, లేజర్ లైట్ అండ్ సౌండ్ షో, సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదించేలా వీఐపీ గ్యాలరీ, పబ్లిక్ గ్యాలరీ.. ఇలా వివిధ గ్యాలరీల ఏర్పాట్లపై అధికారులకు సూచనలిచ్చారు. డ్రోన్ సదస్సు వేదిక అయిన మంగళగిరి సీకే కన్వెన్షన్ నుంచి బబ్బూరి గ్రౌండ్‌కు డెలిగేట్స్‌ను తీసుకురావడం, వాహనాల పార్కింగ్, వివిధ వేదికల ఏర్పాట్లపై చర్చించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌతమి శాలి తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న సురేష్‌కుమార్, సృజన

పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు : మంత్రి కొల్లు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : అత్యంత పారదర్శకంగా మద్యం షాపులు కేటాయించామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మంగళవారం ఆయన బందరులో మాట్లాడుతూ ఐదేళ్లపాటు మద్యం వ్యాపారంతో ప్రజల ప్రాణాలు తీసిన జగన్ రెడ్డికి.. మద్యం షాపుల కేటాయింపు గురించి మాట్లాడే కనీస అర్హత లేదనికల్తీ మద్యం వ్యాపారం నుండి ప్రజల్ని కాపాడాలనే లక్ష్యంతోనే నూతన ఎక్సైజ్ పాలసీని రూపొందించామని తెలిపారు. ఇందుకోసం కేబినెట్ సబ్ కమిటీ ఆరు రాష్ట్రాల్లో తిరిగి అక్కడి పాలసీలను పరిశీలించిందన్నారు. ప్రభుత్వ విధానాలు, పారదర్శకతను చూసి ఎప్పుడూ ఎక్కడా లేని విధంగా 90వేల దరఖాస్తులు వచ్చాయని, వీటి ద్వారా దాదాపు రూ.1798 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వచ్చిందని తెలిపారు.

రేషన్ మాఫియాకు అడ్డుకట్ట : మంత్రి నాదెండ్ల

ప్రజాశక్తి - కంచికచర్ల : కొందరు వ్యక్తులు మాఫియాగా ఏర్పడి అన్ని ప్రాంతాల నుంచి రేషన్ బియ్యాన్ని సేకరించి రీసైకిలింగ్ చేసి వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారని, వీరిని అడ్డుకుంటామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని శ్రీ లక్ష్మి రైస్, సాయి నాధ్ ఆగ్రో లిమిటెడ్ మిల్లును ఆయన మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైస్ మిల్లులోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. మిల్లులో 103 టన్నుల బియ్యం ఉండగా, వీటిలో సుమారు 10 టన్నుల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. మిల్లుకు సీలు వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల విలేకరులతో మాట్లాడుతూ కాకినాడ నుంచి ఇటువంటి దాడులు నిర్వహిస్తున్నామన్నారు. ఈనేపథ్యంలో ఇప్పటి వరకు ఈనెలలో 103 టన్నుల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ దాడులు కొనసాగుతాయన్నారు. మంత్రి వెంట తనిఖీల్లో లీగల్ మెట్రోలజీ శాఖ జాయింట్ కంట్రోలర్ బి.రామ్ కుమార్, జాయింట్ కంట్రోలర్ కష్ణ చైతన్య, అసిస్టెంట్ కంట్రోలర్ బి కుమారి, డిఎస్ఒ ఏ.పాపారావు, ఏఎస్ఓ లక్ష్మి నారాయణ రెడ్డి, నందిగామ రూరల్ సీఐ చవాన్, కంచికచర్ల ఎస్సై బి రాజు తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లును పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల

గతంలో ఇదే మిల్లుపై దాడి

ఇదే మిల్లుపై గత నెల 15న స్థానిక పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించి 31 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు.

కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులకు రుణ సదుపాయం

పైలెట్ ప్రాజెక్టుగా విజయవాడ
విఎంసి కమిషనర్ ధ్యాన చంద్ర

మాట్లాడుతున్న కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ : నేషనల్ అర్బన్ లవ్లీ హుడ్ మిషన్ 2.0 ద్వారా కేంద్ర ప్రభుత్వం 6 క్యాటగిరి లో ఉన్న కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులకు రుణ సదుపాయం కల్పించేందుకు పైలట్ ప్రాజెక్ట్‌గా విజయవాడ, విశాఖపట్నం ను ఎంపిక చేసింది. అందులో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం విఎంసి ప్రధాన కార్యాలయంలోని నూతన భవనంలో ఉన్న మీటింగ్ హాల్‌లో టౌన్ లెవెల్ బ్యాంక్ మేనేజర్లతో, యు సి డి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టులో భాగంగా విజయవాడలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ లాగానే 6 కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్స్ ను ఏర్పాటు చేయాలని. ఆ గ్రూపులో ట్రాన్స్పోర్ట్, కన్స్ట్రక్షన్, డొమెస్టిక్, వేస్ట్, కేర్ వర్కర్లతో విడివిడిగా గ్రూపులను ఏర్పాటు చేయాలని యుసిడి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అలాగే యు సి డి సిబ్బంది ఏర్పాటు చేసిన గ్రూపులకు లోన్లు ఇచ్చేందుకు బ్యాంకర్లు సహకరించవలసిందిగా బ్యాంకర్లను కోరారు. గతంలో ఉన్న నేషనల్ అర్బన్ లైవ్లి హుడ్ మిషన్, ప్రధానమంత్రి స్వానిధి పథకం ద్వారా మంజూరు చేసిన లోన్ నిమిత్తం నగరంలోని ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న మొత్తం 4808 మంది వీధి విక్రయ దారులకు అర్హత కలిగిన వారికి మొదటి, రెండవ మరియు మూడవ ట్రెంచ్ ఋణాలను త్వరితగతిన మంజూరు చేయవలసిందిగా కమిషనర్ సమావేశానికి హాజరైన 19 బ్యాంక్ కోఆర్డినేటర్లకు సూచించారు. ఈ ఋణాలు మంజూరు కొరకు ఫీల్డ్ స్టాఫ్ లైన ఆర్పీలు, సి ఓ లు, సోషల్ వర్కర్లు, సి డి వో లు, బ్యాంక్ కోఆర్డినేటర్లతో సమన్వయం చేసుకొని లబ్ధిదారులకు ఋణ సదుపాయం కల్పించేలా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రియాంక, 19 బ్యాంక్ కోఆర్డినేటర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ యు సి డి వెంకటేశ్వర్లు, యు సి డి సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

బాలికల పాఠశాలలో టిడిపి నేతల హల్‌చల్

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చుకోవాల్సిందే" అంటూ మధ్యాహ్న భోజన కార్మికురాలిని ఒత్తిడిపై చేస్తున్నారు. దీంతో పాఠశాలలో ఉన్న విద్యార్థినులు భయాందోళనకు గురయ్యారు. ఎన్నో ఏళ్లుగా పిల్లలకు భోజనాన్ని వండి పెడుతున్నామని, ఇదే వత్తిని నమ్ముకొని ఉన్నామని ఇప్పటికిప్పుడు తప్పుకోవాలంటే తాను ఎలా జీవించాలని ఆ కార్మికురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చావనైనా చస్తాగానీ తప్పుకునేదే లేదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ ఎవరెవరో పాఠశాలలోకి వస్తున్నారని, ఏదో మాట్లాడుతున్నారని హెచ్‌ఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు భోజనం అందించే దగ్గర కూడా ఇవేమి రాజకీయాలంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మండలవ్యాప్తంగా టిడిపి నేతల హంగామా

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం 2003లో మధ్యాహ్న భోజన కార్మిక వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ వ్యవస్థ మొదట్లో భోజన కార్మికులకు ఎలాంటి జీతభత్యాలు లేవు. సిఐటియు పోరాట ఫలితంగా గత ఐదేళ్లుగా నెలకు రూ.3 వేలు ఇస్తున్నారు. దీంతో భోజన కార్మికులు హెల్పర్ల సహాయంతో విద్యార్థులకు భోజనాన్ని అందిస్తున్నారు. మైలవరం మండలంలో మొత్తం 49 మంది మధ్యాహ్న భోజన కార్మికులున్నారు. వీరు ప్రభుత్వ మెనూ ప్రకారం ప్రైమరీ పాఠశాలలోని ఒక్కో విద్యార్థికి రూ5.88, యుపి పాఠశాల, హైస్కూల్‌లోని ఒక్కో విద్యార్థికి రూ8.57 చొప్పున ఖర్చుచేస్తూ భోజనాన్ని అందిస్తున్నారు. వీరికి ఐదారు నెలలకొకసారి చొప్పున బిల్లులు వస్తాయి. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యను బట్టి సుమారు రూ.60 వేల నుండి రూ.80 వేల వరకు నెలకు ఖర్చవుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి మండలంలోని పలు పాఠశాలలో పనిచేస్తున్న వంట నిర్వాహకులను తొలగించాలని టిడిపి నాయకులు ఒత్తిడి తీసుకొస్తున్నారు. మైలవరంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న వంట నిర్వాహకులు తప్పుకోవాల్సిందే అంటూ రాద్ధాంతం చేస్తున్నారు. సిఐటియు నాయకులు భోజన కార్మికులకు అండగా నిలిస్తున్నారు.

వరద బాధితులను గాలికొదిలేసిన ప్రజా ప్రతినిధులు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

సింగ్‌నగర్లో వరద బాధితుల సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నేతలు బాబురావు, రమణరావు, దుర్గారావు

ప్రజాశక్తి - విజయవాడ : వరద బాధితులను ప్రజా ప్రతినిధులు గాలికొదిలేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు విమర్శించారు. సొంత సంపాదన, మద్యం దుకాణాలను దక్కించుకోవడంపై దృష్టి పెట్టి, బాధితులకు సహాయంపై నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. 45 రోజులు గడిచినా, ఇంకా వేలాది మంది బాధితులకు సాయం అందలేదన్నారు. సిపిఎం నేతలు బి.రమణ రావు, కే.దుర్గారావు తదితరులతో ఆయన మంగళవారం అజిత్ సింగ్ నగర్ తదితర వరద ప్రాంతాలలో పర్యటించారు. వరదబాధితుల సహాయంపై స్థానిక ప్రజలను, కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పలువురు బాధితులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఇప్పటివరకు నయా మపైసా సహాయం అందలేదని, వాహనాలకు రూ.3 వేలు అందినా, ఇంటికి రూ.25 వేలు ఇవ్వలేదని చెప్పారు. ఆటోలు, తోపుడుబండ్లు దెబ్బతిన్నా ఎటువంటి సహాయం చేయలేదని ఆటోవాలాలు, చిరు వ్యాపారులు తెలిపారు. మున్సిపల్ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలలో కోతబెట్టారని బాధిత కార్మికులు తెలిపారు. పర్మినెంట్ కార్మికులకు వరద ప్రాంతాల్లో వేతనాలు పూర్తిగా ఇవ్వలేదన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి విసిగిపోతున్నామని పలువురు బాధితులు ఆవేదన చెందుతున్నారు. దెబ్బతిన్న వ్యాపార, చిన్న సంస్థలకు నగదు అందలేదని, ప్రజాప్రతినిధులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు, సమాధానం చెప్పే నాధుడు లేకుండా పోతున్నారని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ కష్ణానది, బుడమేరు వరదలు వచ్చి 45రోజులు గడిచినా, ఇంకా సహాయం కోసం వేలాదిమంది బాధితులు ప్రజాప్రతినిదులు,ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడటం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని డిమాండ్ చేశారు. ఈపర్యటనలో స్థానిక సిపిఎం నేతలు నిజాముద్దీన్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల అబ్దుల్ కలాం జయంతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా మంగళవారం విజయవాడ లోని బిషప్ అజ్రయ్య స్కూల్‌లో పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్టీఆర్ జిల్లా డీఈవో యు వి సుబ్బారావు గారు మాట్లాడుతూ అబ్దుల్ కలాం చిన్నప్పుడు నుండి ఎంతో కష్టపడి చదివి సైన్స్ పట్ల మక్కువ పెంచుకున్నారని తెలిపారు. ఎన్నో విషయాలు కనుక్కొని భారతదేశాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టారని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా సైన్స్ ఆఫీసర్ డాక్టర్ మైనం హుస్సేన్ మాట్లాడుతూ కలాం విద్యార్థుల పట్ల ఎంతో ప్రేమ ఆప్యాయత చూపేవారని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా బయలాజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షులు డాక్టర్ మామిడి శ్రీనివాస రావు మాట్లాడుతూ పోస్ట్ ప్రజెంటేషన్ చేయటం ద్వారా ఎంతో విజ్ఞానం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన 8,9,10 తరగతుల విద్యార్థులకు ఏపీజే అబ్దుల్ కలాం విజయాలు అనే అంశంపై పాఠశాల స్థాయి పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలు నిర్వహించారు. 30 మందిలో మొదటి పదిమంది విజేతలకు జిల్లా విద్యాధికారి ద్వారా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల సైన్సు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పాల్, రమణ, సుధ పాల్గొన్నారు.

బిషప్ హజరయ్య పాఠశాలలో బహుమతులు అందిస్తున్న డిఇఒ యు.వి.సుబ్బారావు

'ఠాగూర్'లో కలాం జయంతి

ప్రజాశక్తి – విజయవాడ : భారతరత్న అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా విజయవాడ ఠాకూర్ గ్రంథాలయంలో హైస్కూల్ విద్యార్థులకు ఎలక్ ట్యూషన్, క్విజ్ కాంపిటీషన్ పోటీలను విజయవాడలోని విద్యార్థి వికాస వాహన స్వచ్ఛంద సంస్థ, ఠాగూర్ గ్రంథాలయం నిర్వహించాయి. దీనిలో 127 మంది విద్యార్థులు పైగా పాల్గొన్నారు. పోటీల విజేతలగా జడ్పీహెచ్ఎస్ (నున్న) ఫస్ట్ ప్రైజ్, చిట్టూరి హైస్కూల్ (సెకండ్) విజయం సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి యు వి సుబ్బారావు విచ్చేసి విజయతలకు బహుబతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామన్ రావు, గ్రంధాలయ అధికారాణి రమాదేవి, విద్యార్థి వికాసవాహిని వ్యవస్థాపకులు కేశవరావు, సెంటర్ అధ్యక్షులు పద్మనాసి, పద్మ దాసులు, విశ్రాంతి ఉపాధ్యాయులు సాంబశివరావు పాల్గొన్నారు.

ఠాగూర్ లైబ్రరీలో..

మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - విజయవాడ, అర్బన్ : నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి పోలీస్ అవుట్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ భవానీ నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. ఈ విషయాన్ని గమనించిన సహచరులు ఓ ప్రయివేటు ఆసుపత్రిలో ఆమెను చేర్పించారు. సేకరించిన సమచారం ప్రకారం... సోమవారం సాయంత్రం విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుల్‌ను సీఐ ప్రకాష్ దుర్భాషలాడారు. దీంతో తీవ్ర మనస్థాపం చెందిన మహిళా కానిస్టేబుల్ నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. వెంటనే విషయాన్ని గమనించిన సహచర సిబ్బంది ఆమెను ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం మె చికిత్స పొందుతున్నారని, ఎటువంటి ఇబ్బంది లేదని వైద్యులు తెలిపారు.

వేధింపులు అవాస్తవం : సెంట్రల్ ఎసిపి

మహిళా కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, ఎటువంటి ఇబ్బంది లేదని సెంట్రల్ ఎసిపి దామోదర్ వీడియో సందేశం ద్వారా తెలియచేశారు. నాలుగేళ్లుగా ఆమె ప్రభుత్వ ఆసుపత్రి ఓపీ వద్దే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సోమవారం రాత్రి స్టేషన్‌లో డ్యూటీ చేయాలని సీఐ ప్రకాష్ ఆదేశాలిచ్చారని తెలిపారు. అయితే ఆమె కనీసం శాఖా పరంగా డ్యూటీ డ్రెస్ కోడ్ (యూనిఫాం) నిబంధన కూడా పాటించలేదని, ఇది సరికాదని అన్నందుకు ఆత్మహత్యా ప్రయత్నం చేశారని తెలిపారు. సమాచారం అందిన వెంటనే సమీపంలోని ప్రయివేటు ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

ఆపరేషన్ సమయంలో మత్తుపై భయం పోగొట్టాలి : డాక్టర్ ఉప్పులేటి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆపరేషన్ సమయంలో రోగులు అనెస్తీషియా (మత్తు) గురించి భయపడుతుంటారని, ఈ భయాన్ని తొలగించాల్సిన బాధ్యత డాక్టర్లపై ఉందని ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్తియాలజిస్ట్స్ రాష్ట్ర అకడమిక్ ఛైర్మన్ డాక్టర్ ఉప్పులేటితారక ప్రసాద్ అన్నారు. అనెస్తీషియా పట్ల ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈనెల 16న వరల్డ్ అనెస్తీషియా డే సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 1846 అక్టోబర్ 16న మస్సచూసెట్స్ జనరల్ హాస్పిటల్‌లో ఈథర్ ద్వారా మొదటిసారి డబ్ల్యుటిజి మోర్టాన్ అనెస్తీషియా ఇచ్చారని తెలిపారు. అక్టోబర్16న అన్ని సిటీ బ్రాంచ్‌లలో సిపిఆర్ కార్డియో పల్మనరీ రెసిస్టేషన్‌పై, కోల్స్ కంప్రెషన్ ఓన్లీ లైఫ్ సపోర్ట్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాస్ సెక్రెటరీ డాక్టర్ మాదన్మోహన్ రెడ్డి సూచించారు. అన్ని సిటీ బ్రాంచ్‌లలో సిపిఆర్ కోల్స్‌పై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తారక్ ప్రసాద్ తెలిపారు.

డిగ్రీ సర్టిఫికెట్ పోయినది

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, అమీనాపురం గ్రామం వై.పవన్‌కుమార్, S/o వై.పద్మరాజు అను నా యొక్క డిగ్రీ సర్టిఫికెట్ పోయినది. ఆచార్య నాగార్జున యూనివర్శిటీ బి.ఎ. సర్టిఫికెట్ రిజి నెం. **A17BA109042**ను జిరాక్స్ తీయించుకొనుటకు అమీనాపురం నుండి మంటాడ వెళ్ళి జిరాక్స్ తీయించుకొని తిరిగి వచ్చేటప్పుడు చూసుకొనగా నా సర్టిఫికెట్లు పోయినవి. ఎంత వెదికినా దొరకలేదు. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌లో గానీ, వీరంకిలాకు పోలీస్‌స్టేషన్‌లో గానీ అందజేయగలరు.

ఇట్లు
వై.పవన్‌కుమార్, S/o వై.పద్మరాజు,
అమీనాపురం, పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా.
సెల్ నెం. 99512 03660

ప్రకటన

నా క్లయింట్ కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం పోరంకి గ్రామం, డోర్ నెంబరు 3-14, గంగానమ్మ గుడి దగ్గర, మెయిన్ రోడ్డు వాస్తవ్యులు శ్రీ ఆకుల సత్యనారాయణ (లేటు) గారి భార్య శ్రీమతి ఆకుల రమా వెంకటేశ్వరి గారి సంజాయిషీ పొంది ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా:

నా క్లయింట్ అయిన శ్రీమతి ఆకుల రమా వెంకటేశ్వరి గారికి ఇద్దరు కుమారులు. వారు (1) ఆకుల శ్రీరామ్ సన్నాఫ్ సత్యనారాయణ, కేరాఫ్ రాజీవ్ హెూమ్స్, ఉడా పార్కు దగ్గర, ప్రభునగర్, పోరంకి. (2) ఆకుల రామ్ సాయి, సన్నాఫ్ సత్యనారాయణ, కేరాఫ్ రాజీవ్ హెూమ్స్, ఉడాపార్క్ దగ్గర, ప్రభునగర్, పోరంకి నివాసితులు. వారు రకరకాల వ్యాపారాలు, అలవాట్లతో ఇప్పటికే విపరీతంగా అప్పులు చేసి తీర్చలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఇప్పటివరకు వారు చేసిన అప్పులు వారి తల్లిగా నా క్లయింట్ తీర్చిఉన్నారు. ఇప్పటినుండి వారు చేసే అప్పులకు నా క్లయింట్ అయిన ఆకుల రామా వెంకటేశ్వరి గారికి ఎటువంటి సంబంధం, బాధ్యత లేదు. వారు చేసే అప్పులకు వారే బాధ్యులు. అప్పులు ఇచ్చిన వారు, నా క్లయింట్ ను గానీ, ఆమెకు సంబంధించిన ఆస్తులకు గానీ సివిల్ లావాదేవీల ద్వారా బైండ్ చేయజాలరు. గమనించగలరు.

పోరంకి
ది.15-10-2024

నిర్మలేశ్వరరావు, అడ్వకేట్
డోర్ నెంబర్ 15/43,
చర్చి వెనుక, ప్రభునగర్,
పోరంకి, విజయవాడ.
సెల్. 90005 15026

IN THE COURT OF HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM II nd ADDI CHIEF JDGE CITI CIVIL COURT AT:HYDERABAD.
O.P.NO.:1456 OF 2022

BETWEEN:
Pappla Naga Vardhan.
...Petitioner
AND
Chanumolu Venkata Krishna Hari Prasad and Others.
....Respondents.

To,
1.Chanumolu Venkata Hari Prasad,S/o.Satyanarayana, Occ: Owner of car bearing no AP-12-X-3123,R/o.H.No.1-119, Mylavaram Post and Mandal, Krishna Dist, Andhra Pradesh. ... R1
2. ChandanaSubba Rao, S/o.Kancharaiah, Occ: Driver of Car bearing No. AP-12-X-3123, R/o.H.No.1-119,R/o.H.No.Block 1, Paraspeta, Police Qts, Machilipatnam, Krishna Dist.
....R3

Please take Notice that the above OP is filed against you and others for grant of Compensassion the Hon'ble court posted above case on 24-10-2024.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

BY ORDER OF COURT
M/s.M.Srinivas, Advocate
Flat No. 403,RK Residency,
Medipally, Hyderabad

తాగునీరందించండి సారూ...

ఎంఎల్ఎ వద్ద ఏకరువు పెట్టిన ప్రజలు

నందమూరులో సమస్యలను వివరిస్తున్న మహిళలు

ప్రజాశక్తి-పెడన: గతేడాదిగా తాగునీరు లేక అల్లాడిపోతున్నామని కనీసం గుక్కెడు నీరైనా అందించాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వద్ద ప్రజలు మొరపెట్టుకున్నారు. మండల పరిధిలోని నందమూరు, పెద నందమూరు, జింజేరు, అచ్చయ్య వారి పాలెం పంచాయతీ శివారు జింజేరు గౌడ్ పాలెం గ్రామాలలో ప్రసాద్ ఎమ్మెల్యే కష్ణ ప్రసాద్ పల్లె పండుగ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి 47 లక్షలతో ఆరు సిమెంట్ రోడ్లను నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నందమూరు గ్రామంలో గ్రామస్తులు మంచినీటి సరఫరా కావడం లేదని అలాగే గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లేదని పదేళ్లుగా అంగన్వాడి కేంద్రంలోని నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఆమోదం తెలిపారని నిధుల కొరతతో నిర్మాణాన్ని నిలిపివేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో పాఠశాలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా జగనన్న కాలనీలో విద్యుత్ స్తంభాలు వేశారని నేటికీ వైర్లు బిగించి సరఫరా ఇవ్వలేదని చెప్పారు. గ్రామంలో గత 15 ఏళ్లుగా ఏ ఒక్క రోడ్డు వేయలేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. జింజేరు అచ్చయ్యవారిపాలెం శివారు జింజరు గౌడ్ పాలెం గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో కూడా మహిళలు పెద్ద ఎత్తున తాగునీటి కోసం మొరపెట్టుకున్నారు. పంచాయతీ చెరువు చుట్టూ ఫెన్సింగ్ లేకపోవడం వల్ల పశువులు అందులో దిగుతున్నాయని అలాగే ఫిల్టర్ బెడ్లు పూర్తిగా పాడైపోయాయని వాటి వల్ల నీటిని మోటార్ల ద్వారా తోడి పైప్‌లైన్‌లో నుంచి సరఫరా చేస్తున్నారన్నారు. వీటి వలన మంచినీరు కలుషితం అవడంతో తాగేందుకు ఉపయోగంగా లేవని వెంటనే వాటిని రిపేర్ చేయించాలని కోరారు. నందమూరు హైవేకి అనుకొని జింజర్ మీదుగా అచ్చయ్య వారి పాలెం గ్రామానికి వెళ్లే తారు రోడ్డు నిర్మాణం చేపట్టి ఏడాది కావస్తున్న నేటికీ పూర్తి కాలేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై ఎమ్మెల్యే స్పందిస్తూ త్వరలోనే పంచాయతీల్లోని సమస్యలను పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా నందమూరు శివారు పెద నందమూరులో శంకుస్థాపన చేసిన శిలాఫలకంపై సర్పంచి పేరు లేకపోవడం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో జనసేన పెడన నియోజవర్గ ఇన్చార్జి పంచకర్ల సురేష్ బాబు, సర్పంచులు వేముల సత్యనారాయణ, పరసా నరసింహారావు, చిత్తజల్లు నరసింహారావు, మాజీ సర్పంచ్‌లు వేముల వెంకట ప్రసాద్‌రావు, జన్ను బాబురావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు రాజులపాటి సత్యనారాయణ, మట్టా సుబ్రహ్మణ్యేశ్వరరావు, వేముల నోము కృష్ణ, మురాల బాలకృష్ణ, కట్టా వెంకట నాగ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడి

ప్రజాశక్తి-గూడూరు

గూడూరు మండలం లోని కప్పలదొడ్డి, లేళ్ళగరువు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి జి వి శివప్రసాద్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆరోగ్య పరిస్థితులు ఆహారపు శైలిలో మార్పుల వలన వినియోగదారులు సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. రైతులు సొంతంగా సేంద్రియ ఎరువులు తయారు చేసుకొని అవసరమైనపుడు వాడుకునే విధంగా సన్నద్ధం అయ్యేలా ఉండాలని అది తయారు చేసుకొనే పద్దతి ని వివరించారు. ముఖ్యంగా జీవమృతం పది కిలోల పశువుల పెడ 10 లీటర్ల పశువుల మూత్రం, బెల్లం కిలో, శనగపిండి కిలో, నీరు 200 లీటర్లు,పుట్టమన్ను ఒక ప్లాస్టిక్ డ్రమ్ము తో వీటన్నిటిని కలిపి వారం రోజులు పులియబెడుతూ తర్వాత సాగునీటి ద్వారా వాడుకోవాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో .పెరిశెట్టి మధు, కట్టా మూణేశ్వరరావు, కొఠారి ఫని కుమార్, పుప్పాల వాసు, మెట్ల శ్యామల రావు, బుసం తాతారావు, గొర్రు వెంకట సుబ్బారావు, రంగిశెట్టి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యసన వైకల్యంపై విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి-గన్నవరం: ప్రపంచ డిస్లెక్సీయ అవేర్నెస్ మంత్ సందర్భంగా మంగళవారం వాక్ ఫర్ డిస్లెక్సీయాను నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలోని భవిత కేంద్రం వద్ద నుండి ప్రారంభించి గన్నవరం వీధులలో ఈ వాక్‌ను చేశారు. మండల విద్యాశాఖ అధికారి కొండా రవికుమార్ వాక్‌ను ప్రారంభించి మాట్లాడుతూ పిల్లల్లో ఉండే అభ్యసన సమస్యలను గుర్తించి తగిన బోధన మెళకువలను ఉపయోగించి బోధన చేయడం ద్వారా ఈ సమస్యలు అధిగమించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రాణి, ఉపాధ్యాయులు రామానుజమ్మ, సుభాషిణి, శ్రీనివాసరావు, రోజారాణి పాల్గొన్నారు. **పమిడిముక్కల:** మండలంలోని కపిలేశ్వరపురం భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యతో పాటు ఆటలను నేర్పించాలన్నారు. వికలాంగులకు కావాల్సిన సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తుందని, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజినికుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాగ్దానమ్మ పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:**

గన్నవరంలో...

చదువుకునే పిల్లల్లో అభ్యసన వైకల్యాలు సర్వసాధారణమని ఎంఈఓ-1 జగన్మోహనరావు అన్నారు. స్థానిక ఎస్ఇఆర్ఎం హైస్కూల్‌లో మంగళవారం డిస్లెక్సీయ వారోత్సవాల్లో భాగంగా పిల్లల్లో సాధారణంగా ఉండే నిర్దిష్ట అభ్యసన వైకల్యాలు గురించి అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 జి.గోపాలరావు మాట్లాడుతూ 2016 దివ్యాంగుల చట్టం అనుసరించి ప్రభుత్వం వారు ప్రకటించిన 21 వైకల్యాలలో నిర్దిష్ట అభ్యసన వైకల్యం కూడా ఒకటని, నిరంతర సాధన ద్వారా పిల్లలలో పురోభివద్ధిని పెంచాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆ దిశగా ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రమణ, సిఆర్ఎంటిలు మాధవ, పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **మొవ్వ:** మొవ్వ గ్రామంలో భవిత సెంటర్ ఎస్ఎంకే నుండి జిల్లా పరిషత్ హై స్కూల్ వరకు 2కె వాక్‌థాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 లక్ష్మి, ఎస్ఎంకె జడ్పీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శ్రీదేవి, ఐఈఆర్టీలు వాణి, సాయి శ్రీ, నాగకుమారి తదితరులు పాల్గొన్నారు.

మొవ్వలో...

19న మొవ్వలో న్యాయ సేవల శిబిరం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఈ నెల 19వ తేదీన మొవ్వలో నిర్వహించనున్న కొత్త తరహా న్యాయ సేవల శిబిరాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.రామకృష్ణయ్య జిల్లా అధికారులకు సూచించారు. మంగళవారం నగరంలోని న్యాయస్థానాల సముదాయంలో గల న్యాయ సేవా సదన్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జ్ న్యాయ సేవల శిబిరం ఏర్పాట్లపై అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు మండల కేంద్రమైన మొవ్వలోని మండవ జానకి రామయ్య, సులోచన క్షేత్రయ్య కళ్యాణ మండపంలో కొత్త మాడ్యూల్ న్యాయ సేవల శిబిరం నిర్వహిస్తున్నామన్నారు.

మాట్లాడుతున్న రామకృష్ణయ్య

మచిలీపట్నంలో రూ.30 కోట్లతో అభివృద్ధి పనులు : కొల్లు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం నియోజకవర్గంలో 30 కోట్లతో దశలవారీగా అన్ని రోడ్లు, డ్రెన్లు అభివద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం మండలం తాళ్లపాలెం పంచాయతీ తాళ్లపాలెం బీచ్ వద్ద ఉపాధి హామీ చట్టం కింద 38 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ నిధులతో సిసి అప్రోచ్ రోడ్డు (రింగ్ రోడ్డు) నిర్మాణానికి మంగళవారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలో 30 కోట్లతో అన్ని రోడ్లు, డ్రెన్లు అభివద్ధి చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి కుళాయి, డ్రైను, రోడ్డు కనెక్టివిటీ ఏర్పాటు చేయడమే తమ లక్ష్యం అన్నారు. తాళ్లపాలెం బీచ్ వద్ద గతంలో ప్రారంభించిన రోడ్లు అసంపూర్తిగా వదిలేశారని, దీనిని ఇప్పుడు 500 మీటర్లు పొడవు, మూడున్నర మీటర్లు వెడల్పుతో సీసీ రోడ్డుగా సెంటర్ డివైడర్ తో నిర్మిస్తున్నట్లు తెలిపారు. తిరిగి బీచ్‌లో మౌలిక వసతులు అభివృద్ధి చేసి, ఉపాధి, ఆదాయ వనరులు లభించేలా అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో బండి రామకృష్ణ, గొర్రెపాటి గోపీచంద్, గోపు సత్యనారాయణ, కాగిత వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ ఈఈ సుధాకర్ గౌడ్, డిఈ లక్ష్మీనారాయణ, ఏఈ హరిబాబు, ఎంపీడీవో సిహెచ్ వెంకటేష్, కుంచె నాని, తలారి సోమశేఖర్, లంకె శేషగిరి పాల్గొన్నారు.

పోలవరం కాలువలోకి దూకి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామానికి చెందిన షేక్ కరీముల్లా పోలవరం కాలువలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై మంగళవారం ఆత్కూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. వీరపనేనిగూడెం గ్రామానికి చెందిన షేక్ కరీముల్లా (40) ఆటో నడుపుకుంటూ జీవనం సాగించేవాడు. సుమారు 20 ఏళ్ల క్రితం ఏలూరుకు చెందిన జుబేదాతో వివాహం జరగగా ఇద్దరు అబ్బాయిలు సంతానం ఉన్నారు. మొదట్లో భార్యాపిల్లలను బాగానే చూసుకున్నా, తర్వాత మద్యానికి బానిసై వేధిస్తుండడంతో ఆవిడ తన ఇద్దరు కొడుకులు తీసుకొని సుమారు పది సంవత్సరాల క్రితమే ఏలూరు వెళ్లిపోయి తన పుట్టింటికి వద్ద ఉంటుంది. అయితే కరీముల్లా వృద్ధురాలైన తల్లితో ఉంటూ, నిత్యం మద్యం సేవించి ఇంటికి కూడా సరిగా రాకపోవడంతో తల్లి కూడా మందలించడంతో రాత్రి బాగా మద్యం సేవించి ఆత్మహత్య చేసుకుంటానంటూ ఆటో వేసుకుని పోలవరం కాలువ వైపు వెళ్లగా అతని బంధువులు అనుసరిస్తూ వెళ్లారు. రాత్రి వారు చూస్తుండగానే పోలవరం బ్రిడ్జి మీద ఆటో ఆపి కాలువలోకి దూకాడు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా మతదేహం కోసం గాలించారు. ఉదయం 8 గంటల సమయంలో కరిముల్లా మృతదేహం లభ్యమైంది. మతుని సోదరుడి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

దొంగకు జైలు

ప్రజాశక్తి-గన్నవరం: దొంగతనం కేసులో నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ గన్నవరం కోర్టు మంగళవారం తీర్పు చెప్పింది. గన్నవరం సొసైటీ పేటకు చెందిన మండల వెంకట సుబ్బారావు ఇంట్లో 2021వ సంవత్సరంలో చోరీ జరిగింది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు చేసిన గన్నవరం పోలీసులు మేకల తిరుపతిని ముద్దాయిగా గుర్తించారు. గన్నవరం, 8వ మెట్రోపాలిటన్ కోర్ట్‌లో హాజరు పరిచారు. తదుపరి దర్యాప్తు పూర్తి చేసి, గౌరవ 8వ అదనపు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో చార్జిషీట్ దాఖలు చేసినారు. ఈ కేసులో సాక్ష్యులను విచారించిన న్యాయస్థానం నిందితునిపై నేరం నిరూపణ కావడంతో సంవత్సరం కఠిన కారాగార శిక్ష, రూ.2 వేలు జరిమానా విధించింది.

సిసి రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-పమిడిముక్కల: గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. మంగళవారం మండలంలోని మేడూరు, హనుమంతపురంలో పల్లె పండుగ సందర్భంగా సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం పామర్రు ఇన్చార్జిగా మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జక్క శ్రీనివాసరావు, నాదెండ్ల సుబ్రహ్మణ్యం, ఇందిరా, తోడేటి ముత్తయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'ఉల్లాస్' అమలుకు చర్యలు : డిఆర్ఒ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): నూరు శాతం అక్షరాస్యత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ నూతన అక్షరాస్యత కార్యక్రమం 'ఉల్లాస్' జిల్లాలో అమలుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి కే చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం జిల్లా స్థాయి కన్వర్జేన్స్ కమిటీ సమావేశం మంగళవారం డిఆర్ఓ ఛాంబర్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాట్లాడుతూ ఈ కార్యక్రమం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేయబడుతుందన్నారు. స్వయం సహాయక సంఘాలలో లబ్ధిదారులు, ప్రభుత్వ, జడ్పీ, ఎంపీపీ, ఏయిడెడ్ పాఠశాలల్లో ఆయాలు, వంటవారు, హెల్పర్లు, రాత్రి కాపలాదారులు, అంగన్వాడి హెల్పర్లలో నియో లిటరేట్స్ కొంత చదువు కలిగి ఉన్నప్పటికీ మరచిపోయినవారిని ఈ కార్యక్రమం కింద లబ్ధిదారులుగా గుర్తించి అక్షరాస్యత కల్పించుటకు ఉద్దేశించిన కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమములకు జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేసిన విధంగానే మండల స్థాయి కమిటీలను కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. కమిటీలో డిఆర్డిఏ బాధ్యతలు వివరిస్తూ స్వయం సహాయక సంఘాలలో విలేజ్ ఆర్గనైజేషన్ సహాయకులు (వివోఏలు) మరియు క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ లెర్నర్స్ ను, వాలంటీర్ టీచర్లను గుర్తించాలన్నారు. ఈ గుర్తింపు కార్యక్రమం ఈనెల 16 నుండి 24 వరకు నిర్వహించాలన్నారు. 25న రాష్ట్రస్థాయి, ఈనెల 29న జిల్లాస్థాయి, నవంబర్ 2న మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమ నోడల్ అధికారి, జిల్లా వయోజన విద్య ఉపసంచాలకులు హాజీ బేగ్, ఏపీఓ ఎ.అజయ్‌కుమార్, ఉప విద్యాశాఖాధికారి శేఖర్ సింగ్, ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ పాల్గొన్నారు.

దుర్గగుడికి తరలిన భవానీలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రిపై ఈనెల 3వ తేదీ నుండి 12వ తేదీ వరకూ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో దుర్గమ్మ మాల ధరించిన భవానీలు మాలా విరమిడి కోసం దుర్గమ్మ చెంతకు చేరుకునేందుకు మంగళవారం కూడా తరలివచ్చారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి మాలాధారణ చేసిన భవానీలు దుర్గమ్మ దర్శనం కోసం ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. దసరా పండుగ విజయదశమి పూర్తైన మూడవరోజు 15వ తేదీ మంగళవారం కూడా భవానీలు వచ్చి దుర్గమ్మను దర్శించుకున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుండి అధిక సంఖ్యలో భవానీలు ఇప్పటికే విజయవాడ దుర్గమ్మను దర్శింకుని వెళ్ళారు. వివిఐపి, విఐపి అనే తేడా లేకుండా ఇంద్రకీలాద్రి చేరుకుని దుర్గమ్మను దర్శించుకునేందుకు అన్ని క్యూ లైన్లు ఉచిత దర్శనాలు కల్పించారు. రూ. 500, రూ.300 టిక్కెట్లు అమ్మకాలు నిలిపివేయటంతో అన్ని క్యూలైన్ల నుండి యాత్రికులు, భవానీలు ఉచిత దర్శనాలు కల్పించారు. వినాయకుని గుడి వద్ద నుండి కొండపైకి చేరుకునే యాత్రికులు, భవానీలు దుర్గమ్మను దర్శించుకుని అటునుంచి మెట్ల మార్గం గుండా కనకదుర్గానగర్ వైపుకు వెళ్ళాల్సి ఉంటుంది. కనకదుర్గానగర్‌లో దుర్గమ్మ దర్శనం కోసం వచ్చే వారికి అన్నదానం కూడా ఏర్పాటు చేశారు. అదే ప్రాంతంలో భవానీలు, యాత్రికుల కోసం ఏర్పాటుచేసిన లడ్డూ ప్రసాదం కౌంటర్లు కూడా అందుబాటులో ఉన్నాయి.

కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా అచ్యుతరాజు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రంలో సంస్థ ప్రోగ్రాం కో ఆర్డినేటర్‌గా డాక్టర్ కె.అచ్యుత రాజు బాధ్యతలు స్వీకరించారు. అచ్యుతరాజు బాపట్ల వ్యవసాయ కళాశాల నుండి గరికపాడు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు కెవికెలో కో ఆర్డినేటర్‌గా పనిచేసిన కృష్ణంరాజు గరికపాడులోని వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్తగా వెళ్లారు. ఈ సందర్భంగా డాక్టర్ కె అచ్యుతరావు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయంలో వివిధ పంటలపై తగిన సూచనలు అందజేస్తామని, స్థానిక వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రైతులకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పంటలలో సస్యరక్షణ, సస్య పోషణ, ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి శిక్షణ ఇవ్వడంతో పాటు రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వచ్చేలా వ్యవసాయంలో మెలకువలు ఇస్తామని తెలిపారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్సీ ఉమెన్ వెల్ఫేర్ హాస్టల్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల్ లీటల్ సర్వీసెస్ కమిటీ చైర్‌పర్సన్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.శోభారాణి చట్టాలపై అవగాహన కల్పించారు. విజిట్, లీగల్ లిటరసీ క్యాంపు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నిపాక సుందర్రావు అధ్యక్షతన జరిగిన సదస్సులో సీనియర్, జూనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు, లీగల్ సర్వీసెస్ ప్యానల్ న్యాయవాదులు, పారాలీగల్‌వాలంటీర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి ఎం.శోభారాణి

'డిస్లెక్సీయ'పై అవగాహనా ర్యాలీలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు భవిత కేంద్రంలో 'డిస్లెక్సీయ అవగాహన మాసం' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'నిర్దిష్ట అభ్యాసన వైకల్యాలపై అవగాహన కల్పించండి పురోభివృద్ధిని పెంచండి' అనే అంశంపై వాక్‌థాన్ రెండు కిలోమీటర్ల ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శివరాం నాయక్, సహిత విద్య ఉపాధ్యాయులు డి.జానకి, డి.ఉదయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మైలవరం : డిస్లెక్సియా అనేది ఒక రకమైన అభ్యాస వైకల్యం అని అభ్యాస వైకల్యం ఉన్న వ్యక్తికి పదాలు, సంఖ్యల ఉచ్చారణలోను అర్థం చేసుకోవడంలోనూ ఇబ్బంది పడుతుంటారని ఎంఇఒ బాలు అన్నారు. స్థానిక భవితా సెంటర్లోని విద్యార్థులతో డిస్లెక్సియాపై మంగళవారం ఎంఇఒ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్లెక్సియాతో బాధపడుతున్న వ్యక్తులు తమ విద్యాపరమైన, వృత్తిపరమైన ఎంపికలలో పరిమితంగా భావించుకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్‌టి టీచర్లు ఎం.కనకదుర్గ, రాధా రాణి విద్యార్థినులు పాల్గొన్నారు.

విస్సన్నపేట : భవిత వనరుల కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి డిస్లెక్సియా పై అవగాహన పెంచేందుకు వాక్ థాన్ రెండు కిలోమీటర్ల ర్యాలీని మండల విద్యాశాఖ అధికారి ఎన్.సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ నెల ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా డిస్లెక్సియా అవగాహన నెలగా జరుపుకుంటారని ఈ డిస్లెక్సియా గురించి తల్లిదండ్రులకు విద్యార్థులకు సమాజంలో అవగాహన కల్పించటమే లక్ష్యంగా వాక్ థాన్ 2 కిలోమీటర్ల ర్యాలీని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిస్లెక్సియా అనేది ఒక రకమైన అభ్యసన వైకల్యమే అని, వ్యాధి కాదని, డిస్లెక్సియా అంటే ఎవరైనా తెలివిగా ఉన్నప్పటికీ చదవటం, నేర్చుకోవటంలో ఇబ్బంది ఉన్నప్పుడు ఉపయోగించే పదం అని తెలియజేశారు. డిస్లెక్సియాతో బాధపడుతున్న వారికి కుటుంబం మరియు స్నేహితులు సహాయ పడాలని వారిలోని క్రీడలు, నాటకం, కళలు వంటి సృజనాత్మక శక్తిని గుర్తించడం మరియు అభినందించడం చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్, ప్రత్యేక ఉపాధ్యాయులు వి.లజపతిరావు ఎం.కృష్ణ ప్రసాద్ ,డి.రాముడు ఉపాధ్యాయులు, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ : సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో భవిత కేంద్రం, విజయవాడ సెంట్రల్ ఆధ్వర్యంలో మంగళవారం అభ్యసన వైకల్యాల పట్ల ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులకు, సమాజానికి అవగాహన కల్పించేందుకు మంగళవారం 2కె వాక్‌థాన్ నిర్వహించారు. ఈ ర్యాలీ సీతన్నపేటలోని భవిత కేంద్రం నుంచి ప్రారంభమైంది. ఈ వాక్ థాన్‌ను విజయవాడ సెంట్రల్ మండల విద్యాశాఖాధికారి -1 డి. సాంబశివరావు, విజయవాడ సెంట్రల్ మండల విద్యాశాఖాధికారి -2 యు.విజయరామారావు ప్రారంభించి మాట్లాడారు. అభ్యసన వైకల్యం గల పిల్లలు చదవటం, రాయడంలో సమస్యలను ఎదుర్కొంటారన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని అర్థం చేసుకుని వారు సమస్యల నుంచి బయట పడేందుకు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి.ఆర్.ఎం.సి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హర్షియా బేగం, భవిత కేంద్రం ఐఇఆర్ టిలు కె.వెంకట సుధ, జె.కుమార్ మధు, ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజయవాడలో ర్యాలీ...

మైలవరంలో...

విస్సన్నపేటలో...

పెన్నులు, పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - కంచికచర్ల : మాజీ రాష్ట్రపతి ఏపీజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు మంగలవారం కంచికచర్లలో నిర్వహించారు. స్థానిక సత్రం బడిలో.కలాం చిత్ర పటానికి ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, జనసేన నాయకులు రమాదేవి తదితరులు పూల మాల వేసి నివాలులర్పించారు. అనంతరం జనసేన నాయకులు విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా స్థానిక నెహ్రూ సెంటర్లో జనసేన కార్యాలయంలో అబ్దుల్ కలాం చిత్ర పటానికి పలువురు పూల మాల వేసి నివాలులర్పించారు.

వరద బాధితులకు విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: తెలుగునాడు అంగన్వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత ఆధ్వర్యంలో తెలుగునాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ (టిఎన్‌ఎటియు) సభ్యులు మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి వరద బాధితులకు తమ వంతు విరాళంగా లక్ష రూపాయలు అందజేశారు.

నరసాపురంలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - విస్సన్నపేట : మండలం నరసాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం మండల వ్యవసాయ అధికారి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంటలో ప్రస్తుతం పాటించవలసిన జాగ్రత్తలు వాడవలసిన ఎరువులు, నీటి యాజమాన్యం గురించి వివరించారు. ఖరీఫ్ 2024 సీజన్లో ఇ-పంట యాప్‌లో 7360 రైతులు 24414 ఎకరాల్లో పంటలు వేసిన వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు. 10 నుండి 16వ తేదీ వరకు అన్ని రైతు సేవా కేంద్రాలు, సచివాలయంలో ఇ పంట నమోదు జరిగిన జాబితాను సామాజిక తనిఖీకై ప్రదర్శిస్తారన్నారు. రైతులందరూ జాబితాలో రైతు పేరు పంటపేరు, పంట రకం, విస్తీర్ణం, జలాధారం, పంట విత్తిన తేదీ వివరాలను సరిచూసుకుని ఏవైనా అభ్యంతరాలుంటే రాతపూర్వకంగా గ్రీవెన్స్ రూపంలో రైతు సేవ కేంద్రం సిబ్బందికి తెలపొచ్చున్నారు. గ్రీవెన్స్‌లో వచ్చిన అభ్యంతరాలు ఆర్.ఎస్.కె సిబ్బంది సరిచేసిన తర్వాత తుది జాబితా 18న ప్రదర్శనలో ఉంచటం జరుగుతుందని తుది జాబితా ప్రదర్శించిన తర్వాత ఎటువంటి మార్పులు చేర్పులు చేయబడవని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసాపురం గ్రామ రెవెన్యూ అధికారి కాంతారావు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఉషా, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబ డుతున్న వన్ స్టాప్ సెంటర్, విజయవాడలో కాంట్రాక్టు/ఔట్సోర్సింగ్ పద్ధతిపై పని చేసేందుకు స్థానిక అర్హులైన 18 నుండి 42 సంవత్సరాల వయస్సు గలిగిన మహిళా అభ్యర్థుల నుండి కొన్ని పోస్టులకు దరఖాస్తులు కోరారు. మహిళలకు 5 సంవత్సరాలు, వికలాంగులకు 10 సంవత్సరాల గరిష్ట వయస్సు సడలింపు ఉంది. సెంటర్ అడ్మినిస్ట్రేటర్ -1 పోస్ట్, 2) సైకో-సోషల్ కౌన్సెలర్ -1 పోస్ట్, సెక్యూరిటీ గార్డ్/నైట్ గార్డ్ - 2 పోస్టులు. ఈ నెల 16 నుండి 25వ తేదీ లోపు ఆసక్తిగల స్థానిక మహిళా అభ్యర్థులు ntr.ap.gov.in నుండి దరఖాస్తులు డౌన్లోడ్ చేసుకొని అన్ని ధ్రువపత్రాల నకళ్ళు గజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి దరఖాస్తులు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం, విజయవాడ డోర్ నెంబర్ 6-93, కార్మెల్ చర్చి ఎదురురోడ్, కానూరులో అందజేయాలని ఉమాదేవి తెలిపారు.

అంగన్వాడీ టీచర్లకు బిఎల్ఒ డ్యూటీ నిలిపేయాలి

ప్రజాశక్తి - వీరులపాడు : అంగన్వాడీ టీచర్లకు బిఎల్ఒ డ్యూటీలు నిలిపివేయాలని ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్యకు వినతిపత్రం అందజేశారు. వీరులపాడు అంగన్వాడీ టీచర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ మేరకు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ అనేక సమస్యలతో పలు ఇబ్బందులకు గురవుతున్నారని చిన్నారులకు పౌష్టికాహారం అందించడం చిన్నారులకు వారి ఇంటి వద్ద నుండి అంగన్వాడీ కేంద్రాలు తీసుకురావడంలో టీచర్లు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గ్రామాల్లో ఉన్న గర్భిణులకు పౌష్టికాహారంతో పాటు వారి ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించే బాధ్యత అంగన్వాడీ టీచర్స్ నిర్వహిస్తున్నారని వీటితోపాటు అదనంగా బిఎల్ఒ డ్యూటీ నిర్వహించడం కష్టంగా ఉందని అన్నారు. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సరిత, కృష్ణవేణి రేణుక కవిత, తదితరులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చెత్త డంపింగ్ సమస్యను పరిష్కరించరూ..!

ప్రజాశక్తి-గన్నవరం: చెత్తను ఎక్కడ పడేయాలో తెలియక గన్నవరం పంచాయతీ అధికారులు పాలకవర్గ సభ్యులు తలలు పట్టుకుంటున్నారు. చెత్త డంపింగ్ యార్డ్ కేటాయింపుకు జిల్లా అధికారులు సైతం పట్టనట్లు వ్యవహరిస్తుండటంపై గన్నవరం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ట్రాక్టర్‌లో చెత్తను తీసుకెళుతున్న అధికారులు పేదల పేటలను విస్మరించడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. పంచాయతీ పరిధిలో 70 మంది పారిశుధ్య కార్మికులున్నారు. పట్టణంలో 20 వార్డులు ఉండగా రోజుకు ఏడు ట్రాక్టర్ల చెత్త సేకరిస్తున్నారు. ఈ చెత్తను గొల్లనపల్లి పరిధిలో ఉన్న వారి గోతుల్లో పోయడానికి అనుమతి ఇచ్చినా స్థానికులు వ్యతిరేకించడంతో పరిస్థితి రివర్స్ అయింది. ఆగిరిపల్లి రోడ్డులో పోస్తే ఊరుకోమని రైతుల అడ్డం తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో పారిశుధ్య కార్మికులు చెత్తను రోడ్ల పక్కన వేసి తగలబెడుతున్నారు. జిల్లా కలెక్టర్ చెత్త డంపింగ్‌కు గొల్లనపల్లి ఏరియాలో ఆర్‌ఎస్ నెంబర్ 88లో స్థలం కేటాయిస్తూ గతంలో ఉత్తర్వులు ఇచ్చారు. కానీ రెవెన్యూ అధికారులు స్థలం చూపించడానికి ముందుకు రావడం లేదు. దీనికి తోడు గొల్లనపల్లి గ్రామస్తులు గన్నవరం చెత్త తమ ఏరియాకి తీసుకురావద్దని అడ్డం తిరిగారు. దీంతో చెత్త డంపింగ్ పెద్ద సమస్యగా మారిపోయింది. 25 వేల మంది జనాభా ఉన్న గన్నవరం పట్టణంలో చెత్త డంపింగ్‌కు స్థలం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రెండు రోజులకు, మూడు రోజులకు ఒకసారి చెత్తను పోగేస్తున్న పరిస్థితి ఉంది. చెత్తను పారవేయడానికి స్థలం లేదని అందుకే చెత్తను తీసుకువెళ్లడం లేదని సిబ్బంది చెబుతున్నారు. ఎమ్మార్వో కార్యాలయం గోడ పక్కన చెత్తకుప్పలు వేసి నిప్పు పెడుతున్నారు. అదేవిధంగా జాతీయ రహదారి పక్కనే చెత్తకుప్పలు వేసి నిప్పు పెడుతున్నారు. ఆగిరిపల్లి రోడ్డులో, బుద్దవరం రోడ్డులో, ముస్లిం పేట ఏరియాలో చెత్తను తగలబెడుతున్నారు. ఆగిరిపల్లి రోడ్డులో పెద్ద గొయ్యి చేసి దాంట్లో చెత్త వేసి నిప్పు పెట్టడంతో విపరీతంగా పొగకమ్ముతోంది. ఇలాగైతే చెత్తను పారవేయడానికి స్థలం లేక ఎక్కడి చెత్త అక్కడే ఉండిపోయి మురుగు కంపు కొడుతుందని, రోగాలు వ్యాపిస్తాయని జనం ఆందోళన చెందుతున్నారు. ఈ సమయంలో ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుధ్య పరిస్థితులను మెరుగుపర్చడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ముఖ్యంగా గన్నవరం ఎమ్మెల్యే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు.

27న ఆరుద్ర శత జయంతి

ప్రజాశక్తి-గుడివాడ : ఈనెల 27వ తేదీ ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో ఆరుద్ర శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తునట్లు సాహితీ స్రవంతి గౌరవ అధ్యక్షుడు లంకా సురేంద్ర తెలిపారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జయంతి వేడుకలకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర అధ్యక్షులు కంగారు మోహన్, కష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యాజీ, సత్యం పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవులు, మేధావులు, సాహితీ ప్రియులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

22న జాబ్‌మేళా

ప్రజాశక్తి-పెడన: ఈ నెల 22వ తేదీన పట్టణంలోని బొడ్డు నాగయ్య జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మంగళవారం కోరారు. ఇందుకు సంబంధించిన జాబ్ కేలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళా ఉపాధి అవకాశాలు కల్పిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామారావు, లెక్చరర్లు గిరి, గంగాధర్లు పాల్గొన్నారు.

బాల్యం నుండే క్రమశిక్షణను అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): బాల్యం నుండి క్రమశిక్షణ దేశభక్తి పెంపొందించుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విద్యార్థులకు ఉద్బోధించారు. స్థానిక చిలకలపూడి పాండురంగ మున్సిపల్ హైస్కూల్‌ను మంగళవారం మంత్రి సందర్శించి ఎన్సిసి క్యాడేట్లకు యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్సిసి ద్వారా క్రమశిక్షణ, నాయకత్వం అలవడుతుందని, మాతభూమికి సేవ చేసే అవకాశం కలుగుతుందని అన్నారు. దేశ నాయకులలో ఎంతోమంది ఎన్సిసి ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని దేశానికి ప్రజలకు సేవ చేసి కీర్తి గడించిన వారేనని అన్నారు.స్థానిక నాయకులు బండి రామకష్ణ మాట్లాడుతూ మాజీ కేంద్రమంత్రి చిరంజీవి కూడా ఎన్సిసి శిక్షణ ద్వారా కటోర శ్రమ అలవర్చుకున్న వారేనని గుర్తు చేశారు .పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూవీ కష్ణమూర్తి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ

కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీ విశ్వనాథం, 9వ డివిజన్ ఇంచార్జి కొట్టే వెంకట్రావు, స్థానిక నాయకులు కుంచే నాని, డిప్యూటీ డిఇఓ శేఖర్ సింగ్, ఎంఈఓలు దుర్గాప్రసాద్, గురు ప్రసాద్, విద్యా కమిటీ చైర్మన్ సతీష్, ఎన్సిసి అధికారి ఏ.వి. రామాంజనేయులు, పీడీ రమేష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

నిరసన తెలుపుతున్న భవన నిర్మాణ కార్మికులు

ప్రజాశక్తి-గుడివాడ : టిడిపి కూటమి అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు చేసిందని అందులో భవన నిర్మాణ కార్మికుల సమస్యల్ని పరిష్కరిస్తానని వాగ్దానం చేయడం జరిగింది కానీ నేటికి అవి కార్యరూపం దాల్చలేదని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు రేపాని కొండ విమర్శించారు. మంగళవారం స్థానిక ఏలూరు రోడ్డులోని గౌరీశంకర్ సెంటర్లో భవన నిర్మాణ కార్మికులు ఉచిత ఇసుక అమలు చేయాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కొండ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పనులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉచిత ఇసుక పథకాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి నూతన కార్మికులకు కూడా కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఓలేటి సీతారామయ్య, నాయకులు తంబి, మూడేడ్ల నారాయణ, రమేష్ బాబు. పండు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాంకు నివాళి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మాజీ రాష్ట్రపతి డా. ఎపిజె అబ్దుల్ కలామ్ 93వ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. కృష్ణా విశ్వవిద్యాలయంలోని అబ్దుల్ కలామ్ సెంట్రల్ లైబ్రరీలో ఆయన చిత్రపటానికి విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య ఎంవి బసవేశ్వర్‌రావు, ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎన్ ఉష, కంప్యూటర్ సైన్స్ డీన్ ఆచార్య సుందర కృష్ణ, ఆచార్య దిలీప్, సహ



అవనిగడ్డలో...

ఆచార్యులు డా.వీరబ్రహ్మాచారి, డా. ఎం కోటేశ్వరరావు తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. **గన్నవరం:** ముస్తాబాద నవభారత్ హైస్కూల్లో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. కరస్పాండెంట్ షేక్ ఇమామ్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో షేక్ జాకీర సుల్తానా తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నేరేళ్ల తేజ, జిల్లా క్యాబినేట్ డిప్యూటీ సెక్రటరీ నూకల సాంబశివరావు, జోన్ చైర్పర్సన్ ఎండి ఇస్మాయిల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ నెల్లి రాంబాబు, ప్రతినిధులు పొగిరి రాము, నల్లా శ్రీనివాస్, హాసన్ అహ్మద్, నేరెళ్ల కష్ణ తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** గాంధీ క్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో అబ్దుల్ కలాం విగ్రహానికి అవనిగడ్డ

కృష్ణా వర్సిటీలో...

ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పూలదండలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్ రామ్, దివిసీమ లలిత కళా సమితి కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖరరావు, తుర్లపాటి రామ్మోహన్రావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, గాజుల జయగోపాల్ పాల్గొన్నారు.

రైతుల జాబితా ప్రదర్శన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: పంటలు సాగుచేస్తున్న రైతుల వివరాలను రైతు సేవా కేంద్రాల్లోని నోటీసు బోర్డుల్లో సోమవారం ఉంచామని మండల వ్యవసాయ అధికారి ఎల్. సునీల్ మంగళవారం తెలిపారు. మండలంలో 2024 ఖరీఫ్ పంట కాలంలో 17 రైతు సేవా కేంద్రాల పరిధిలో 22,102 ఎకరాల్లో సాగు చేస్తున్న పంటలు, రైతుల వివరాలను ఈ క్రాప్ నమోదు చేసినట్లు చెప్పారు. రైతు సేవా

కేంద్రాల పరిధిలో సాగు చేసిన పంటలు, రైతుల సమాచారం ముసాయిదా జాబితాను ఆయా రైతు సేవా కేంద్రాల్లో నోటీసు బోర్డులో ప్రదర్శించినట్లు చెప్పారు. ఈ జాబితాలపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 16వ తేదీలోపు రైతులు అర్జీ రూపంలో అధికారులకు తెలపాలన్నారు. ఆయా సమస్యలను పరిశీలించిన అనంతరం 18వ తేదీ తుదిజాబితా విడుదల చేస్తామన్నారు. తుదిజాబితా ఆధారంగా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ జరుగుతుందని ఎఓ సునీల్ తెలిపారు.

రహదారులకు మరమ్మతులు చేయండి : సిపిఎం

ప్రజాశక్తి-గుడివాడ: రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో రహదారులు మరమ్మతుకు నోచుకోలేదని ఫలితంగా అనేకమంది రోడ్డు ప్రమాదాలకు గురయ్యారని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు ఈ ప్రభుత్వంలో జరగవని ప్రజలు భావించారన్నారు. కానీ ఆ దిశగా నేటి ప్రభుత్వం ఇంకా ఎటువంటి పనులూ ప్రారంభించలేదన్నారు. గుడివాడ - విజయవాడ వెళ్లే ప్రధాన రహదారి మరమ్మతుకు నోచుకోలేదని, దీని వల్ల రాత్రిపూట వాహనదారుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. నందివాడలోని పెదలింగాల రోడ్డు వర్షం పడినప్పుడు ఆ గ్రామం నుంచి బయటికి రావాలంటే చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పాడైపోయిన రోడ్లను మరమ్మతు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు లంకా సురేంద్ర, ప్రజా సంఘాల నాయకులు కోటేశ్వరరావు, యలమర్తి కోటేశ్వరావు, ఆవిర్నేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నోటుపుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ప్రపంచ విద్యార్థి దినోత్సవం సందర్భంగా స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రెండు స్కూళ్లల్లో 60 మంది విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిళ్లు అందజేశారు. అలాగే అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు పాఠశాల శుభ్రత గురించి అవగాహన కల్పించి సోప్స్, బిస్కెట్స్ పంపిణీ

చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు ఎం.పెరుమాళ్లు, కెనవాబు, వైపీసీ ప్రసాద్, ఎస్ పరంధామయ్య, జె మోహనరావు, సిహెచ్.బాలాజీ, మౌలిక గ్రేస్ పాల్గొన్నారు.

మనోజ్‌కుమార్‌కు బంగారు పతకం

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఆలిండియా ట్రెక్కింగ్ క్యాంప్ 35వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సీసీ విభాగం చిత్తూరులో నిర్వహించిన వాలీబాల్, సాంస్కృతిక కార్యక్రమాల్లో కాకినాడ గ్రూప్ ప్రథమ స్థానం సాధించగా అందులో సభ్యునిగా ఉన్న ఏజీఅండ్‌ఎస్ కళాశాల ఎన్సీసీ క్యాడెట్ ఎం.మనోజ్‌కుమార్ విశేష ప్రతిభ కనపరచి బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మనోజ్‌కుమార్‌ను ప్రిన్సిపల్ ఎం.శివనాథ్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, ఎన్సీసీ ఆఫీసర్ పి.శ్రీరామ్ తేజ అభినందించారు.

పలుచోట్ల 'పల్లె పండుగ'

మైలవరంలో...

ప్రజాశక్తి - వీరులపాడు : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం తలపెట్టిన పల్లెపండుగ కార్యక్రమం మండలంలోని జుజ్జూరు, అల్లూరు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులతో కలిసి ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ కింద పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణా ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తుందని అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు కూటమిప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.4500 కోట్లను అభివృద్ధి పనులకు కేటాయించిందన్నారు. సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవనకల్యాణ్ గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 20 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఒక్కో మండలానికి ఐదుకోట్ల మేర నిధులు మంజూరైనట్లు వివరించారు. జుజ్జూరు గ్రామంలో సుమారు 70 లక్షలు, అల్లూరులో రూ. 40 లక్షలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రామావత్ కోటి ఎంపిటిసి షేక్ నాగుల్ మీరా మండల అభివృద్ధి అధికారి అరుంధతి దేవి తహశీల్దార్ షేక్ హుస్సేన్ ఏపీవో జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు

మైలవరం : పల్లెల్లో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. గ్రామాలను తీర్చిదిద్దేందుకు ఎపి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. మంగళవారం మైలవరం, పొందుగల, మొరుసుమల్లి, గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పలు సిసి రోడ్లకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని చిల్లకల్లు గ్రామంలో ఉపాధి హామీ నిధుల నుండి 70 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రెయిన్స్, తిరుమలగిరి గ్రామంలో 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డు కమ్ డ్రయిన్ నిర్మాణానికి స్థానిక నేతలు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, చిల్లకల్లు, తిరుమలగిరి గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీదేవి

నిత్యావసరాల ధరలను నియంత్రించాలి

ప్రజాశక్తి ఎ.కొండూరు : కేంద్రంలో రాష్ట్రంలో పెంచిన ధరలను నియంత్రించాలని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి డిమాండ్ చేశారు. మంగళవారం ఎ.కొండూరు మండలం చీమలపాడు పానెం ఆనందరావు స్వగృహం వద్ద షేక్ మరియమ్మ అధ్యక్షతన సిపిఎం గ్రామ శాఖ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, ధరల పెరుగుదల, విద్యుత్ చార్జీల పెరుగుదల ప్రజలపై ఏ విధంగా భారాలు పడుతున్నాయో వివరించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ భారాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిపిఎం ఏ కొండూరు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, నాయకులు ఆనందరావు, ఎం. స్వరాజ్యం, పి. ఎలిజబెత్ రాణి, జల్ది మారతమ్మ పాల్గొన్నారు.

లారీ పట్టివేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : చిల్లకల్లు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసును పోలీసులు మంగళవారం ఛేదించారు. వివరాల ప్రకారం... ఈ నెల 9వ తేదీన జగ్గయ్యపేటకు చెందిన ఆరిఫ్ అనే డ్రైవర్ కు డ్యూటీ ఎక్కించి కర్ణాటక శివశక్తి షుగర్ ఫ్యాక్టరీలో 630 షుగర్ బ్యాగులను లోడ్ చేయించుకుని అన్లోడింగ్‌కు ఒడిస్సా రాష్ట్రం కుర్దాకు వెళ్తున్నారు. మార్గమధ్యంలో జగ్గయ్యపేట ఆటో నగర్‌లో ఈ నెల 11న మధ్యాహ్నం మరమ్మతులకు గురైంది. దీంతో లారీని ఆటోనగర్ షెడ్ వద్ద పెట్టి మరమ్మతులు చేయించుకుని 12న రాత్రి బయలుదేరి వెళ్తూ మార్గమధ్యంలో చిల్లకల్లు వద్ద కింగ్ దాబా ఎదురుగా ఉన్న లారీ పార్క్ చేసి 13న చూడగా లారీ కనిపించలేదు. దీంతో చిల్లకల్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. డిసిపి కె.ఎం.మహేశ్వరరావు పర్యవేక్షణలో నందిగామ ఎసిపి డాక్టర్ బి.రవికిరణ్ పర్యవేక్షణలో జగ్గయ్యపేట సిఐ జానకి రామ్ తన సిబ్బందితో చాకచక్యంగా లారీని పట్టుకున్నారు. పోలీసులు విచారించగా తనకు 8 లారీలున్నాయని, ఆర్థిక ఇబ్బందుల రీత్యా ఆ లారీని తనే దాచి చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేశానని లారీలోని సరుకు అమ్ముకునేందుకు ఇలా చేశానని ఒప్పుకున్నాడు.

తిరువూరులో యుటిఎఫ్ ఆధ్వర్యాన ఎంఎల్‌సి ఓట్ల నమోదు

ప్రజాశక్తి - తిరువూరు : త్వరలో జరగనున్న కృష్ణా, గుంటూరు పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) తిరువూరు కార్యాలయంలో నేతలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా

యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మచ్చా శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టభద్రులందరు శాసనమండలి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు యుటిఎఫ్ కార్యాలయంలో దరఖాస్తుల నమోదు చేస్తామని, పట్టభద్రులు ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నేతలు ఎస్.వెంకటేశ్వర్లు, మేదుగు సుధాకర్, ఆర్. వినయ్ కుమార్, పి.నాగేశ్వరరావు, డి.అపర్ణ, ఈ. భరతకుమారి, బి. ప్రమీల తదితరులు పాల్గొన్నారు

సమస్యలపై నిలదీత

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిపి ఆకుల హనుమంతరావు (రంగ) ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం వాడివేడిగా జరిగింది. ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు గ్రామాలకు సంబంధించిన అనేక సమస్యలపై ఆయా శాఖలకు సంబంధించిన అధికారులను నిలదీశారు. కొంతమంది అధికారులు సమావేశానికి గైర్హాజరు అవ్వటంపై సర్పంచులు ఎంపీటీసీలు. ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్, ఎంపిడి ఓ శ్రీనివాసరావు, ఆయాశాఖలకు సంబంధించిన అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నందిగామ మండల పరిషత్ సమావేశానికి హాజరైన సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తదితరులు

చెరువులో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తిరువూరు : ప్రమాదవశాస్తూ చెరువులో పడిన వ్యక్తి మతి చెందిన సంఘటన తిరువూరులో చోటు చేసుకుంది. అక్కపాలెం వెళ్లే రోడ్డు పక్కన ఉన్న మల్లమ్మ చెరువులో మృతదేహం నీళ్లపై తేలియాడుతూ మంగళవారం స్థానికులకు కనిపించింది. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ సత్య నారాయణ సిబ్బందితో వెళ్లి మృతదేహాన్ని బయటకు తీయించారు. రాజుపేట రజక బజారు చెందిన కోడి ప్రసాద్ (45) మృతదేహం గుర్తించారు. వ్యవసాయం, వంట మేస్త్రిగా పనిచేస్తున్న ప్రసాద్‌కు కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడికి మతిస్థిమితం సరిగా ఉండదని, ఫిట్స్ వస్తుంటాయని, ఈ నెల 13వ తేదీ రాత్రి సుమారు 9 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్ళి తిరిగి ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్ఐ తెలిపారు. రాత్రి సమయంలో మల మూత్ర విసర్జనకు వెళ్లి ప్రమాద వశాత్తు కాలుజారి చెరువులో పడి ఊపిరాడక మతి చెందినట్లు అయన చెప్పారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముక్తేశ్వరపురంలో 'పొలంబడి'

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని ముక్తేశ్వరపురం గ్రామంలో మంగళవారం పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట వ్యవసాయ సంచాలకులు భవాని రైతులకు పత్తి పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం ఈ పంట నమోదు చేసిన రైతులు జాబితాను సామాజిక తనిఖీ నిమిత్తం ఏర్పాటు చేసినట్లు రైతులందరూ ఈ నెల 16వ తేదీ నాటికి తమ పంట నమోదు వివరాల్లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఆర్ఎస్కే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్ ఎరువులు వాడకం వద్దు

ప్రజాశక్తి - తిరువూరు : పంటలకు కాంప్లెక్స్ ఎరువులు వాడకంతో పలు అనర్థాలు ఎదురవుతాయని జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ టి.మాధవీలత సూచించారు. మండలంలోని ఎరుకో పాడులో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కాంప్లెక్స్ ఎరువుల వాడకం తగ్గించడంతో పాటు సూక్ష్మ పోషకాలు అధికంగా ఉండే సూటి ఎరువుల వాడకంతో పంటలకు సమతుల పోషకాలు అందించవచ్చునని మాధవి లత తెలిపారు. పంటల్లో మిత్ర పురుగుల గుర్తింపుతో ఎక్కువ పోషకాలను అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు వ్యవసాయ సహాయ సంచాలకులు జి.కెనడి, మండల వ్యవసాయ అధికారిణి పి.పద్మ, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

బండిపాలెం సొసైటీ పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : 'పాడి రైతు సంక్షేమం మన మతం - అలుపెరగని సేవ మన అభిమతం" అనే కార్యక్రమంలో భాగంగా చిల్లకల్లు క్లస్టర్ పరిధిలోని బండిపాలెం సొసైటీని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు సందర్శించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, పాడి రైతులతో ఆంజనేయులు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాలఉత్పత్తిదారులకు కృష్ణా మిల్క్ యూనియన్ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు అత్యధిక పాల రేటును ఇవ్వడమే కాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని, వీటిని ఉపయోగించుకోవాలని కోరారు. కృష్ణా మిల్క్ యూనియన్ మేలు జాతి వీర్యం కోసం సంవత్సరానికి రూ.2 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. అత్యధికంగా పాలు సరఫరా చేస్తున్న గోరంట్ల దుర్గారావు డెయిరీ ఫారంకు వెళ్లి కృష్ణా మిల్క్ యూనియన్ వారు సప్లై చేసిన మేలు జాతి కృత్రిమ వీర్యం ద్వారా పుట్టిన దూడలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బోర్డు డైరెక్టర్ సి.హెచ్.లవయ్య, ట్రస్ట్ డైరెక్టర్ ఐ.రామారావు, వెటర్నరీ ఆఫీసర్ ప్రసాద్, మేనేజర్ యస్వంత్, ట్రైనీ మేనేజర్ నరేష్, సంఘ అధ్యక్షురాలు అడుసుమల్లి కృష్ణ కుమారి, సంఘ పాలక వర్గ సభ్యులు, సూపర్ వైజర్, పాడి రైతుల పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఆంజనేయులు

నేత్రాలు దానం

ప్రజాశక్తి - గంపలగూడెం : నేత్రాల దానంతో మరో కరికి వెలుగుని వ్వచ్చని నేత్ర నిపుణులు డాక్టర్ రవి పేర్కొ న్నారు. మండలం లోని కను మూరు గ్రామానికి చెందిన వజ్రాల బ్రహ్మ రెడ్డి(60) అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెం దారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు. కాగా, తిరువూరు లైన్స్ క్లబ్ మెంబర్ (అడ్వకేట్) గోగి రెడ్డి కృష్ణారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను నేత్రాల దానానికి ఒప్పించారు. ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి (విజయవాడ) వైద్యులు డాక్టర్ రవికుమార్ నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా, రవి మాట్లాడుతూ, బ్రహ్మారెడ్డి నేత్రాల దానం పలువురికి ఆదర్శప్రాయంగా ఉండాలని కోరారు.

సమగ్ర సమాచారంతో రాకుంటే చర్యలు

అధికారులతో సమీక్షలో కలెక్టర్ బాలాజీ హెచ్చరిక

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సమగ్ర సమాచారంతో రాకపోయినా, ముందస్తు సమాచారం లేకుండా సమావేశాలకు గైరాజరు అయిన క్రమ శిక్షణ చర్యలు తప్పవని వివిధ శాఖల జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ డికె బాలాజీ హెచ్చరించారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వంద రోజుల జిల్లా కార్యాచరణ ప్రణాళికపై వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. చాలామంది అధికారుల పనితీరు పట్ల జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులతో 388 పంట కుంటలు నిర్మించాల్సి ఉండగా 350 పూర్తయ్యాయని, 580 ఎకరాల్లో ఉద్యాన తోటలు పెంపకం జరగాల్సి ఉండగా 619 ఎకరాల్లో పెంపకం పూర్తి అయిందని, రహదారి మొక్కల పెంపకం 200 ఎకరాల్లో జరగాల్సి ఉండగా 235 ఎకరాల్లో పూర్తయిందని, వివిధ సంస్థల్లో మొక్కల పెంపకం 25 ఎకరాలకు గాను 12 ఎకరాల్లో పూర్తయిందని, 34 ఎకరాల్లో బ్లాక్ ప్లాంటేషన్ కు గాను 25 ఎకరాల్లో పూర్తయిందని, 54 ట్రెంచులకు గాను 57 ట్రెంచులు, 20 కిలోమీటర్ల సిసి రోడ్లకు గాను 6.1 కిలోమీటర్ల రోడ్డు, 12 కిలోమీటర్ల మురికి కాలువలకు గాను 7 కిలోమీటర్ల కాలువలు, 3 కిలోమీటర్ల బిటి రోడ్డుకు గాను ఒక కిలోమీటర్లు రోడ్డు పూర్తయ్యాయని డ్వామా పిడి కలెక్టర్కు వివరించారు. ఈ సమావేశంలో జడ్పి సీఈఓ కన్నమనాయుడు, డ్వామా పిడి శివప్రసాద్, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణరావు, సిపిఓ గణేష్, విద్యుత్ శాఖ ఎస్ ఈ సత్యానందం, , డీఎంహెచ్వో డాక్టర్ గీతాబాయి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సూర్యఘర్ అమల్లో లక్ష్యాన్ని చేరుకోవాలి

కృష్ణాజిల్లాలో పిఎం సూర్యఘర్ పథకం అమలులో వేగాన్ని పెంచి నిర్దిష్ట లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ విద్యుత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ 'పిఎం సూర్యఘర్ – బిజిలి ముఫ్తి యోజన' పురోగతిపై జిల్లాలోని విద్యుత్ ఉద్యోగులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరికీ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలనే మంచి ఆలోచనతో 78 వేల రూపాయల వరకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, ఈ చక్కని అవకాశం సద్వినియోగం చేసుకునేలా వినియోగదారులను ప్రోత్సాహించాలని విద్యుత్ ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. ఇందులో ఎనర్జీ అసిస్టెంట్లు కీలకపాత్ర పోషించాలని ఆదేశించారు. జిల్లాలో 1200 మంది వినియోగదారులు పీఎం సూర్యఘర్ యోజన కింద నమోదు చేసుకోగా కేవలం 142 మంది వినియోగదారులకు మాత్రమే గ్రిడ్ తో అనుసంధానం చేయటం జరిగిందని, అందులో 102 మంది వినియోగదారులకు సబ్సిడీ అందజేయడం జరిగిందని విద్యుత్ అధికారులు కలెక్టర్ కు వివరించారు.

రెండు గ్రూపుల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి-గన్నవరం

మండలంలోని పురుషోత్తపట్నం గ్రామంలో మంగళవారం రాత్రి పాత గొడవల నేపథ్యంలో రెండు గ్రూపులు పరస్పరం దాడులు చేసుకున్నాయి. కత్తులు, కర్రలు, రాడ్లతో దాడిచేసిన సంఘటన గ్రామంలో అలజడి రేపింది. పోలీసుల కథనం మేరకు గ్రామానికి చెందిన వీర్లపల్ల అంజనేయులు కుటుంబానికి, రేషన్ డీలర్ కోట కొండలరావు కుటుంబానికి ఎప్పటి నుండో గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రేషన్ సరుకుల కోసం వెళ్లిన ఆంజనేయులు కుమారుడు మహేష్ కు , కొండలరావుకు మధ్య మాటమాట పెరిగి గొడవకు దారితీసింది. ఈ విషయమై మహేష్, ఆతని తల్లి నాగమల్లేశ్వరి పోలీస్ స్టేషన్కు వెళ్లి కొండలరావుపై ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో రెండు కుటుంబాల వారు బాహాబాహీ తలపడ్డారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆంజనేయులు, ఆతని భార్య నాగమల్లేశ్వరి. కుమారుడు మహేష్, బందువులు బాబురావు, నాగమణిని చికిత్స నిమిత్తం బందువులు గన్నవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అదేవిధంగా కొండలరావుతో సహ కొంతమంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సై ప్రేమ్ కుమార్ కేసు పరిశీలిస్తున్నారు. రెండు గ్రూపుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

సాదియా అల్మాస్కు ఘన స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం: పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్, స్ట్రాంగాల్ గాల్ ఆఫ్ ఇండియా షేక్ సాదియా అల్మాస్ మంగళవారం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆమె సౌత్ ఆఫ్రికాలో ఈ నెల 3 నుంచి 14 వరకు జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో నాలుగు స్వర్ణ పతకాలు సాధించారు. గన్నవరం విమానాశ్రయం చేరుకున్న స్వాదియాకు పవర్ లిఫ్టింగ్ కోచ్, కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు.

జనావాసాల మధ్య మద్యం వద్దు

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల గ్రామంలోని సంత మార్కెట్ వెనుక భాగంలో మద్యం దుకాణం ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిసిందని, ఆ ప్రాంతంలో ఏర్పాటు చేయవద్దని ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఘంటసాల ఎస్ఐ ప్రతాప్ రెడ్డికి సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ ప్రాంతానికి 100 మీటర్ల లోపే వీరబ్రహ్మేంద్ర స్వామివారి దేవాలయం, పోలేరమ్మ దేవాలయం ఉందని తెలిపారు. అదేవిధంగా సమీపంలోని చర్చి దగ్గరలో ట్యూషన్ పాయింట్ ఉండటంతో నిత్యం విద్యార్థులు చదువుకునేందుకు వస్తూన్నారని ఈ ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేస్తే తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, తక్షణమే ఈ ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటుకు స్థానికులమైన తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, వేణు (గౌతమ్ ట్యూటోరియల్), అమృతం నాంచారమ్మ, అమతం భూలక్ష్మి, ఏ.సుబ్బమ్మ, మేరుగు కవిత, భిక్షం, రమణ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

డిసెంబర్లో సిపిఎం కృష్ణాజిల్లా మహాసభ

ప్రజాశక్తి-చల్లపల్లి: డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో చల్లపల్లిలో జరిగే సిపిఎం కృష్ణాజిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు కోరారు. మంగళవారం స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడీ లేని రాజ్య స్థాపనే సిపిఎం లక్ష్యమన్నారు. ప్రతి మూడేళ్లకు ఒకసారి మహాసభలు పెట్టి కేంద్రంలో రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదల వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు మాట్లాడుతూ ప్రజాసంఘాల నాయకులు, సభ్యులు ఐక్యంగా జిల్లా మహాసభ జయప్రదం చేయాలని సూచించారు. చల్లపల్లి మండల అధ్యక్షుడు యద్దనపూడి మధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బండి ఆదిశేషు, సిహెచ్ మోహన్ రావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎకు నిర్మాణ కార్మికుల వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ: భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని కోరుతూ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ పిలుపు మేరకు ఆ యూనియన్ నాయకులు మంగళవారం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బిల్డింగ్ వర్కర్ల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, గత వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన 12 14 మెమోను రద్దు చేసి స్క్రూట్ ని ఆమోదం జరిగి నిలుపుదల చేసిన క్లైమూలను పెండింగ్ కార్డులను ఇవ్వాలని, ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు యాసం శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు అన్నపరెడ్డి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు ముత్యాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణకుమారికి సన్మానం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ ఏరియా ప్రభుత్వ వైద్యశాల కమిటీ సభ్యురాలుగా నియమితులైన జనసేన పార్టీ మహిళా నాయకులు బచ్చు కృష్ణకుమారిని ఆ పార్టీ జిల్లా కార్యదర్శులు మంగళవారం సత్కరించారు. అవనిగడ్డలోని కృష్ణకుమారి నివాసానికి వెళ్లి ఆమెకు అభినందనలు తెలిపారు. జనసేన పార్టీలో మహిళలకు ఎప్పుడు అత్యంత ప్రాధాన్యతను ఆ పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇస్తారని అదే రీతిలో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మహిళలకు ప్రాధాన్యతనిస్తున్నారని జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత గాజుల శంకర్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ఉపాధ్యక్షులు బొప్పన వృధ్వి, రామకోటిపురం పంచాయతీ సభ్యులు మట్టి శివ పార్వతి పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సాయిబాబాకు నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి: పౌర హక్కుల ఉద్యమ నేత, ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబాకు చల్లపల్లి ప్రధాన కూడలిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 90 శాతం అంగవైకల్యంతో ఉన్న ప్రొఫెసర్ సాయిబాబాను పదేళ్ల పాటు అక్రమంగా నిర్బంధించి అతి క్రూరంగా హింసించడం కక్ష పూరిత ధోరణి కాదా అని ప్రశ్నించారు. సాయిబాబా మతి మానవహక్కుల ఉద్యమానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డా ప్రసాద్, నక్కా శ్రీనివాసరావు, నాగమల్లి, ప్రజా సంఘాల నాయకులు మీర్ రిజ్వాన్, కొండేటి భాస్కర రావు, సాంబశివరావు, పరుచూరి జనార్దనరావు, దాసి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు వ్యాన్ డ్రైవర్ల సమ్మె

ప్రజాశక్తి-కంకిపాడు: మూడు నెలలుగా జీతాలివ్వకపోవడంతో తాడిగడప మున్సిపాలిటీలో ఇంటింటికి తిరిగి తడిపొడి చెత్తని సేకరించే వ్యాన్ డ్రైవర్లు చేపట్టిన సమ్మె మంగళవారానికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పెనమలూరు మండలం సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ గత నెల 26వ తేదీన కమిషనర్కు కార్మికులకు వినతిపత్రం ఇచ్చినా ఎటువంటి స్పందనా లేదన్నారు. మూడు నెలలుగా జీతాలివ్వకుంటే కార్మికుల కుటుంబాలు ఎలా బతకాలని ప్రశ్నించారు. అధికారులు స్పందించి కార్మికుల సమస్యను పరిష్కరించకపోతే మిగతా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికి కార్మికులందరూ సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే బోడె ప్రసాద్కు కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మస్తాన్వలి, తాడిగడప మున్సిపాలిటీ వర్కర్స్ అధ్యక్షురాలు వై.సరళ, గుంజి నరసయ్య, నరేంద్ర, సురేష్, దుర్గారావు, హరీష్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల అలసత్వం తగదు : ఎంపిపి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి కొన్ని శాఖల అధికారులు రాకపోవడంపై ఎంపిపి ఈడుపుగంటి రాజామణి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. జరిగిన గత కొన్ని సమావేశాలకు కొన్ని శాఖల అధికారులు అలసత్వం వహించి సమావేశానికి హాజరు కావడం లేదని ఆమె అసహనం వ్యక్తం చేశారు. సభ ముందు తమ శాఖలు చేసిన నివేదికలు ప్రవేశపెట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉంటున్నారని అన్నారు. ఎంపీడీవో రవికాంత్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులకు సమావేశ సమాచారం అందించామని అయినప్పటికీ వివిధ శాఖల అధికారులు రాకపోవడంపై ఆయన ఉన్నతాధికారులకు కంప్లైంట్ చేస్తామని అన్నారు. ఇరిగేషన్, డ్రైనేజ్ శాఖలకు సంబంధించిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని ఈ శాఖల అధికారులు తమ పద్ధతి మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు. పంట కాలవల్లో గుర్రపు డెక్క విపరీతంగా ఉండటం వలన వర్షం నీరు పంట పొలాలను ముంచెత్తుతుందని, రైతులకు జవాబు చెప్పాల్సిన అధికారులు రాకపోవడంపై ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కర కట్టల వెంబడి ఉన్న గడ్డిని పాట పెట్టుకుంటూ ఆ డబ్బును ఏమి చేస్తున్నారో కూడా తెలపకుండా కనీసం గుర్రపు డెక్క కూడా తొలగించడం లేదని పలువురు ఎంపిటిసీలు తెలిపారు. బొద్దపాడు ప్రభుత్వ పాఠశాలలోనే ఒక ఉపాధ్యాయుడు విద్యార్థుల ముందే మందు తాగుతున్నాడని దీనిపై అనేకమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఆ ఉపాధ్యాయుడు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని బొద్దపాడు గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్ సభకు తెలిపారు. ఆ ఉపాధ్యాయుడుపై చర్య తీసుకోవాలని ఎంఈఓ వెంకటేశ్వరరావుకు తెలిపారు. ఎడ్లబండ్లతో ఇసుకను రాత్రి పగలు తేడా లేకుండా తోలుతున్నారని ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే తోలుకునేలా చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ కుసుమకుమారి తెలిపారు. కొన్ని గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు ఎడ్లబండ్లతో తోలి ఒకచోట డంప్ చేసి అక్రమంగా ట్రాక్టర్లో, లారీలలో లోడింగ్ చేసుకుంటున్నారని దీనిని అరికట్టవలసిన రెవెన్యూ, పోలీసు వారు ముడుపులు అందుకొని పట్టించుకోవడంలేదని సభ ముందు తెలిపారు. వివిధ గ్రామ పంచాయతీల ఎంపిటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

టీకాతో 'మెనింజైటిస్' నుంచి రక్షణ

ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ ఖిజర్ బాషా

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : వ్యాక్సిన్ వేయించడం ద్వారా తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ మెనింజైటిస్ వ్యాధి నుంచి పిల్లలను కాపాడుకోవచ్చని ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు, అను మై బేబీ హాస్పిటల్ పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ ఖిజర్ బాషా కన్సల్టెంట్ అన్నారు. ప్రపంచ మెనింజైటిస్ దినోత్సవం సందర్భంగా మంగళవారం జరిగిన అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దినోత్సవం మెనింజైటిస్ వ్యాధి పట్ల అవగాహన పెంచడం ఈ వ్యాధిని నిర్మూలించడానికి జరుగుతున్న ప్రపంచ ప్రయత్నాలను ముందుకు తీసుకువెళ్లడం, సమస్యను ముందుగా గుర్తించడం, టీకా ద్వారా వ్యాధిని నివారించడం, తద్వారా ప్రాణాలను రక్షించే సామర్థ్యాన్ని ప్రోత్సహించడం కోసం నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 2.5 మిలియన్లకు పైగా మెనింజైటిస్ కేసులు

నమోదవుతున్నాయని, ఇది తీవ్రమైన ఆరోగ్య సంక్షోభాన్ని సూచిస్తుందన్నారు. ఈ వ్యాధి బారిన పడుతున్న వారిలో దాదాపు 70 శాతం మంది ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు అని చెప్పారు. మెనింజైటిస్ అనేది మెదడు మరియు వెన్నుపాము (మెనింజెస్) చుట్టూ ఉన్న రక్షిత పొరల యొక్క వాపు అని, సాధారణంగా బ్యాక్టీరియా, ఫంగల్ లేదా వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుందన్నారు. మెడ పట్టేయడం, జ్వరం, గందరగోళం లేదా మానసిక స్థితి మారడం, తలనొప్పి, వికారం వాంతులు వంటి లక్షణాలుంటాయని, 9 నుంచి 23 నెలల మధ్య వయస్సు ఉన్న పిల్లలు, రోగనిరోధక శక్తి లేని వ్యక్తులు రద్దీగా ఉండే వాతావరణంలో నివసించే కళాశాల విద్యార్థులు వంటి అధిక-ప్రమాదకర వ్యక్తులు, టీకాకు ప్రాధాన్యత ఇవ్వాలి"అని అన్నారు.

మంగళ్‌దీప్ 'ఫ్యూజన్' విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ అగరుబత్తి బ్రాండ్‌లలో ఒకటైన ఐటిసి మంగళ్‌దీప్ తమ తాజా శ్రేణి అగరుబత్తి మంగళ్‌దీప్ ఫ్యూజన్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా నగరంలోని ఓ హోటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ మ్యాచెస్ అగరుబత్తి వ్యాపార విభాగం చీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తాయల్ మాట్లాడుతూ క్లాసిక్, ఆధునిక పరిమళాల వినూత్న మిశ్రమమైన ఈ అగరుబత్తి, తమ వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా చేసుకుందన్నారు. ఆధునికతను స్వీకరించినప్పటికీ తమ ఆధ్యాత్మిక అభ్యాసాలను అనుసరించాలని కోరుకునే వారి కోసం మంగళదీప్ ఫ్యూజన్ రూపొందించబడిందన్నారు. ఈ వినూత్న ఉత్పత్తి శ్రేణి భారతీయ గృహాల్లో సాంప్రదాయకంగా ఉపయోగించే సహజ పదార్థాలు సువాసనలను జాగ్రత్తగా ఎంపిక చేసి రూపుదిద్దబడిందని, ఇది అగరుబత్తి అనుభవాన్ని భక్తి కోసం ఆధునిక సుగంధ ప్రయాణంగా మార్చే లక్ష్యంతో ఉందన్నారు. ఫ్యూజన్ యొక్క ప్రతి ప్యాక్ మూడు రకాల అగరుబత్తిలను కలిగి ఉంటుందని, ప్రతి ప్యాక్‌లోనూ ఒక సాంప్రదాయ, ఒక ఆధునిక సువాసనను వినూత్నంగా మిళితం చేశారన్నారు. బొగ్గు రహితంగా ఉండే ఈ అగరుబత్తి ప్యాక్ దాని ప్రత్యేకమైన సువాసనల కలయికలతో రోజువారీ ప్రార్థనలకు ఆహ్లాదకరమైన మలుపును తీసుకువస్తుందని, వీటిలో వెటివర్, మట్టి సువాసనతో జోడించిన చందనం యొక్క ప్రశాంతత, స్ఫూర్తి లేదా దర్భ (సేజ్) యొక్క సువాసనతో అనుబంధించబడిన లావెండర్ యొక్క ఆహ్లాదకరమైన నోట్స్ వంటివి ఉంటాయన్నారు. అదనంగా, ఇది ఔద్ యొక్క లోతైన, విలాసవంతమైన అరేబియా సువాసనతో శ్రావ్యంగా మిళితం చేయబడిన సాంబ్రాణి యొక్క గొప్ప, రెసిన్ వాసనలో వినియోగదారులను ఆకర్షిస్తుందన్నారు. మంగళదీప్ ఫ్యూజన్ అన్ని స్టోర్ లతో పాటూ ప్రముఖ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉందని, త్వరలో ఇ-కామర్స్ స్టోర్‌లలో అందుబాటులోకి రానుందని చెప్పారు.

టిడిఆర్ బాండ్లను మంజూరు చేయాలి

మంత్రికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-విజయవాడ : టిడిఆర్ బాండ్స్ విడుదలపై ఉన్న ఆంక్షలను తొలగించి, అర్హులయిన వారందరికీ బాండ్స్ ఇవ్వడానికి ప్రభుత్వం నుంచి మంజూరుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మునిసిపల్ శాఖామంత్రి పి.నారాయణను టిడిపి సీనియర్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు కోరారు. స్థానిక సిఆర్‌డిఎ కార్యాలయంలో మంత్రి నారాయణను సాంబశివరావు మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాస్తి సాంబశివరావు మాట్లాడుతూ టిడిఆర్ బాండ్స్‌పై ఉన్న ఆంక్షల వలన సంబంధిత బాండ్స్ దారులు అనేక రూపాల్లో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇదే అంశంపై పలుసార్లు గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. బాండ్స్ ద్వారా వినిగదారులకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకునేలా ఉన్నత స్థాయిలో ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ టిడిఆర్ బాండ్స్ మంజూరు అంశంలో వినియోగదారులకు ఉపయోగం ఉండేలా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం స్థాయిలో చర్యలు తీసుకుంటామని మంత్రి హామీనిచ్చినట్లు జాస్తిసాంబశివరావు వివరించారు.

సమస్యలపై ఎంఎల్‌ఎకు వినతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై తూర్పు నియోజకవర్గం ఎంఎల్‌ఎ గద్దె రామ్మోహన్‌రావుకు మంగళవారం వినతిపత్రం అందజేవారు. ఆయన గృహం వద్ద కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) తూర్పు నగర కమిటీ ఆధ్వర్యంలో సామూహిక వినతిపత్రం అందజేశారు. తూర్పు నగర కమిటీ సిఐటియు అధ్యక్షులు వి.బి.రాజు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు తీవ్రతరం అవుతున్నాయని ఐదు సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మికులు రోజువారి పనులు లేక ఉపాధి కోల్పోయి విసిగి వేసారి పోయారని, కుటమి ప్రభుత్వం వచ్చి 100 రోజులైనప్పటికీ ఇసుక సమస్య వల్ల భవన నిర్మాణ సమయానికి సంబంధించిన కార్మికులు, చిన్న, మధ్యతరగతి బిల్డింగ్ యజమానులు పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని అన్నారు. భవన నిర్మాణ కార్మికులు పనులు లేక అప్పుల పాలయ్యారని ఇసుక ఉచితంగా అందుబాటు ధరలో ఇవ్వాలని కోరారు. వరద కారణంగా భవన నిర్మాణ

ఎంఎల్‌ఎకు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

కార్మికులు తీవ్రంగా నష్టపోయారని ఈ నష్టాన్ని ప్రభుత్వమే భర్తీ చేయాలని దానికి జీవన భృతి కోరారు. ఎంఎల్‌ఎ స్పందిస్తూ ఈ నెల 26 నుంచి ఇసుక అందుబాటులోకి తీసుకొస్తామని 40 ఇసుక రీచ్‌లు తెరిపించి భవన నిర్మాణం రంగానికి అందజేస్తామని తెలిపారు. సంక్షేమ బోర్డు కార్మిక శాఖ మంత్రితో చర్చిస్తామని భరోసా ఇచ్చారు. వీలైనంత త్వరగా అమలులోకి తీసుకొస్తామని అన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిఐటియు నాయకులు టి.చంద్రశేఖర్, వై.ఏడుకొండలు, బి.రవీంద్ర, ఎస్.కనక వేణుగోపాలకృష్ణ, పి.కిరణ్ కుమార్, తదితరులున్నారు.

టొయోటా 'అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్' ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం), అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'ని నిర్వహిస్తుందని ఇందులో కారు కొనుగోలుపై ఆఫర్లు ఉంటాయని సంస్థ ప్రతినిధి ఎం.బాబూరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ప్రత్యేకమైన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఏ) ప్యాకేజ్‌లు ఉన్నాయి అన్నారు. 2022లో విడుదల అయినప్పటి నుండి, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ దాని అత్యాధునిక సాంకేతికత, డైనమిక్ పనితీరు, అత్యుత్తమ ఇంధన సామర్థ్యంతో దేశవ్యాప్తంగా వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. ఈ ప్రత్యేక ఆవిష్కరణలో భాగంగా, ఈనెల 31 వరకు డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంచబడిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌ను ఎంచుకునే కస్టమర్‌ల కోసం రూ.50,817 విలువైన కాంప్లిమెంటరీ ప్యాకేజీని టికెఎం అందిస్తోందని తెలిపారు. వివరాలకు టొయోటో డీలర్ షోరూంలో సంప్రదించవచ్చని తెలిపారు.

డిఎస్‌సి ఉచిత శిక్షణ దరఖాస్తు గడువు పెంపు

జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ఉత్తర్వుల మేరకు ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులకు ఉచిత డిఎస్‌సి శిక్షణ అందించడం జరుగుతుందని ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు https://jnanabhumi.ap.gov.in/ (జ్ఞాన భూమి) వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 21లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సిక్స్‌స్టెప్ వెరిఫికేషన్ కూడా ఆయా సచివాలయాల్లో జరగాల్సి ఉంటుందని ఈ నెల 27న నిర్వహించే స్క్రీనింగ్ పరీక్షలో మెరిట్ అభ్యర్థులను అర్హత ప్రకారం ఉచిత శిక్షణకు ఎంపికచేయడం జరుగుతుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులకు రెసిడెన్షియల్ విధానంలో ఉచిత డిఎస్‌సి శిక్షణ ఇవ్వనున్న నేపథ్యంలో ఎంప్యానెల్ మెంట్ కోసం దరఖాస్తు చేసుకునే శిక్షణ సంస్థలు కనీసం గత రెండు డిఎస్‌సి రిక్రూట్‌మెంట్లకు శిక్షణ ఇచ్చి ఉండటం, గత డిఎస్‌సి నియామకాల్లో కనీసం వంద మంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు పొందియుండటం తదితర అర్హతలు ఉండాలన్నారు. ఆసక్తి వ్యక్తీకరణ డాక్యుమెంట్ నెం.757795ను ఏపీ ఈ-ప్రొక్యూర్మెంట్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసినట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న శిక్షణ సంస్థలు ఈ నెల 21లోగా ఈ డాక్యుమెంట్‌ను చేసుకోవాలని సూచించారు.

అబ్దుల్ కలాం సేవలు నిరుపమానం : వెలంపల్లి

ప్రజాశక్తి - వన్‌టౌన్ స్థానిక బ్రాహ్మణ వీధిలోని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం నందు మాజీ రాష్ట్రపతి, భారత రత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దేశానికీ రాష్ట్రపతిగా, శాస్త్రవేతగా అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం నేటి యువతకు స్ఫూర్తి మంత్రంగా నిలిచారన్నారు, అయన అడుగుజాడలలో యువత అందరు నడవాలన్నారు, ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు షేక్ రెహమాతున్నీసా, తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి ఉచిత నట్టల నివారణ మందు

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 31వ తేదీ వరకు గొర్రెలు మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందు వేయనున్నట్లు జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. నట్టల నివారణ మందు వేయడం ద్వారా జీవాల బరువు పెరిగి, మరణాలు తగ్గుతాయన్నారు. రక్తహీనత నివారించబడి, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. నట్టల నివారణ మందును జిల్లాలోని ప్రతి పశు వైద్యశాలలోనూ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. 15 రోజుల కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది గొర్రెలు, మేకలకు ఉచితంగా మందులు వేస్తున్నట్లు జిల్లాలోని గొర్రె, మేకల పశు పోషకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు హనుమంతరావు కోరారు.

తుపాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - విజయవాడ : బంగాళాఖాతంలో అల్పపీడనం నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వైసిపి సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు సూచించారు. తుపాన్ హెచ్చరికల దష్ట్యా ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం సంభవించకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విపత్తు నిర్వహణా దళాలు, ఐఎండీ బందాలు, రెస్క్యూ సహాయక సిబ్బందితో పాటు స్థానిక రెవెన్యూ, మున్సిపల్, పోలీసు శాఖలను అప్రమత్తంగా ఉంచాలని కోరారు. ముంపు ప్రాంతాలను ముందుగానే గుర్తించి.. పునరావాస కేంద్రాలు, షెల్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి మండలంలోనూ కమాండ్ కంట్రోల్ రూమ్ లను సిద్ధం చేసి.. ఎంత వర్షపాతం నమోదవుతుందో గంటగంటకు పర్యవేక్షించాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని.. అవసరమైన యంత్రాంగం, పరికరాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు.

ప్రజాదర్బార్‌లో వినతుల స్వీకరణ

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలోని అల్లూరు పార్టీ కార్యాలయంలో మంగళవారం ప్రజల నుండి నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజాదర్బార్ నిర్వహించి వినతి పత్రాలను స్వీకరించారు. వారి సమస్యలు విన్న ఆమె వాటిని పరిష్కరిచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే పలు సమస్యలను తక్షణమే పరిష్కరిం చాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.